వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 174 విశాఖపట్నం, 22 ఏప్రియల్ 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

విలేకరులు కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు దిగువ తెలిపిన ప్రాంతములలో విలేకరులు కావలెను.
పాయకరావుపేట, కోటవురట్ల, నర్సీపట్నం, అడ్డురోడ్డు, తాళ్లపాలెం, ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి, ఆనందపురం, తగరపువలస, విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013785256

## చందనోత్సవ నిబంధనలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సింహాచలం దేవస్థానం శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి చందనోత్సవం, సందర్భంగా వాహనాల మీద వచ్చే భక్తులకు, విశాఖపట్నం సిటీ ట్రాఫిక్ పోలీసు విభాగం వారికి సూచనలు.

చందనోత్సవం సందర్భంగా రు: 1000/- రు:300/- టికెట్లు వారు ఉచిత దర్శనానికి వెళ్లేవారు శొంఠ్యాం వైపు నుంచి వచ్చు వాహనదారులు అందరికీ అడవివరం జంక్షన్ వద్ద ఆటోలకు, కార్లకు మరియు టూవీలర్లకు పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేయడం జరిగింది, వారి వాహనములను నిర్దేశించిన ప్రదేశంలో పార్కింగ్ చేసుకొని అడవివరం జంక్షన్ వద్ద దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ఉచిత బస్సులలో ప్రయాణం చేసి కొండపైకి వెళ్ళవలెను.

శొంఠ్యాం వైపు నుంచి వచ్చే భారీ వాహనములకు అడివివరం వైపు ప్రవేశము లేదు కనుక శొంఠియం నుంచి వచ్చేవారు ఆనందపురం మీదుగా గాని లేదా పెందుర్తి మీదుగా కానీ వెళ్ళవలెను.

హనుమంత వాకవైపు నుండి ఆటోలలో, కార్లలో, టూ వీలర్‌లపై వచ్చే రు: 1000/- రు:300/- టికెట్లు వారు ఉచిత దర్శనానికి వచ్చేవారు అడివివరం జంక్షన్ వద్ద ఆటోలకు, కార్లకు, టూవీలర్లకు పార్కింగ్ ప్రదేశము ఏర్పాటు చేయడం జరిగింది. వారికి నిర్దేశించిన ప్రదేశంలో వాహనములను పార్కింగ్ చేసుకుని అడవి వరం జంక్షన్ వద్ద దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ఉచిత బస్సులలో ప్రయాణం చేసి కొండపైకి వెళ్ళవలెను.

హనుమంత వాకవైపు నుంచి పెందుర్తి మరియు గోపాలపట్నం వైపు వెళ్లే భారీ వాహనములు అడవి వరం వైపు నుంచి రాకుండా ఆనందపురం నుంచి లేదా మద్దిలపాలెం ఎన్ఏడి వైపు నుంచి వెళ్ళవలెను.

చందనోత్సవం సందర్భంగా రు:1500/- టికెట్లు వారు అందరూ కూడా సిటీ నుంచి హనుమంతవాక వైపు మీదుగా ఆరిలోవ, పైనాపిల్ కాలనీ, న్యూ టోల్గేట్ వద్దకు వచ్చి న్యూ టోల్గేట్ పక్కనే వారి కార్లకు పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేయడం జరిగింది, వారు ఆ కారులను నిర్దేశించిన ప్రదేశంలో పార్కింగ్ చేసుకొని బిసి వెల్ఫేర్ హై స్కూల్ గ్రౌండ్ వద్ద వారి కోసం ఏర్పాటు చేసిన ఏసీ బస్సులలో ప్రయాణం చేసి కొండపైకి వెళ్ళవలెను. దర్శనం అనంతరం అవే ఏసీ బస్సులలో తమ పార్కింగ్ ప్రదేశాలకు చేరుకుని తమ తమ వాహనాలలో హనుమంతవాక మీదుగా వెళ్ళవలెను.

గోపాలపట్నం మరియు వేపగుంట వైపు నుండి కార్లు, ఆటోలలో, టూ వీలర్ పై వచ్చే రు: 1000/- రూ.300/- మరియు ఉచిత దర్శనం భక్తులు పాత గోశాల నుండి సింహపురి కాలనీ వరకు ఉన్న బిఆర్‌టిఎస్ మధ్య రోడ్ లో కార్లకు పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేయడం జరిగినది, ఆటోలకు సింహపూరి కాలనీ నుండి అప్పన్నపాలెం వరకు ఉన్న బిఆర్‌టిఎస్ మధ్య రోడ్ లో పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఓల్డ్ గోశాల సాయి నగర్ వద్ద టూ వీలర్స్ కు పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. వాహనదారులకు వారికి నిర్దేశించిన ప్రదేశంలో తమ వాహనములను పార్కింగ్ చేసుకుని సింహపురి కాలనీ వద్ద నుండి గోశాల మీదుగా దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ఉచిత బస్సుల లో ప్రయాణం చేసి కొండపైకి వెళ్ళవలెను

గోపాలపట్నం మరియు పెందుర్తి వైపు నుండి వచ్చే టూవీలర్ వాహనదారులకు కలశం జంక్షన్ దగ్గరలో గల శ్రీదేవి కాంప్లెక్స్ వద్ద టూ వీలర్ పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. టూ వీలర్ వారు అక్కడ వరకు వచ్చి టూవీలర్ లను అక్కడ లో నిర్దేశించిన ప్రదేశంలో

(మిగతా 2లో)

## రాష్ట్ర ఆదాయ విధానాలపై ముఖ్యమంత్రి సమీక్ష



ఆదాయార్జన శాఖలపై ఇవాళ సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. ఆదాయాలను ఆర్జించే శాఖల్లో మెరుగైన విధానాలు ఉండాలని సీఎం జగన్ అధికారుల్ని ఆదేశించారు. దీనివల్ల సమర్థత పెరుగుతుందని, పన్నులుచెల్లించేవారికి సౌలభ్యంగా సేవలు అందుతాయన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. మానవ ప్రమేయాన్ని తగ్గించి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సేవలందించే విధానాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. వీటిని అధ్యయనం చేసి వచ్చే సమీక్షా సమావేశంలో తనకు నివేదించాలని జగన్ ఆదేశించారు.

గత ఏడాదితో పోలిస్తే వాణిజ్య పన్నుల ఆదాయ వృద్ధిలో ఏపీ మెరుగైన పనితీరు కనబరిచినట్లు అధికారులు సీం జగన్ కు తెలిపారు. కర్ణాటక, మహారాష్ట్రల కంటే మెరుగైన స్థానంలో ఏపీ ఉందన్నారు. గత ఏడాదితో పోలిస్తే కర్ణాటకలో 27.51శాతం, మహారాష్ట్రలో 24.4 శాతం, ఆంధ్రప్రదేశ్ లో 25.29శాతం వృద్ధి ఉందన్నారు. యంత్రాంగంలో సరైన విధానాలను అమలు చేయడంద్వారా సమర్థత గణనీయంగా పెరుగుతుందని, దీనివల్ల లీకేజీలు అరికట్టడమే కాకుండా పన్ను చెల్లింపుదారులకు చక్కటి సేవలు అందుతాయని, తద్వారా ఆదాయాలు పెరుగుతాయని సీఎం జగన్ తెలిపారు.

స్టాంపులు రిజిస్ట్రేషన్ల ఆదాయం వృద్ధి చెందినట్టుగా అధికారులు సీఎంకు వెల్లడించారు. గత ఐదేళ్లుగా ఇది క్రమంగా పెరుగుతూ వస్తుందన్నారు. 2018-19లో ఈ శాఖ ఆదాయం రూ.4725 కోట్లు కాగా, 2022-23 నాటికి రూ.8071కోట్లకు చేరింది.రిజిస్ట్రేషన్లు, టౌన్ ప్లానింగ్ విభాగాలు, మండల కార్యాలయాలు, గ్రామవార్డు సచివాలయాలు సహా ఇతర చోట్లకూడా ఎక్కడా కూడా అవినీతికి ఆస్కారం ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సేవలు అందించడంలో అత్యంత పారదర్శకత ఉండాలన్నారు. ఎవరికి ఫిర్యాదు చేయాలన్న దానిపై ఏసీబీ నంబర్లను ఆయా కార్యాలయాల్లో ప్రముఖంగా కనిపించేలా హోర్డింగ్స్‌ఉంచాలని సీఎం సూచించారు.

రాష్ట్రంలో బీరు, మద్యం వినియోగం తగ్గినట్లు అధికారులు సీఎంకు తెలిపారు. 2018-19 తో పోలిస్తే 2022-23లో 12.61శాతం లిక్కర్ వినియోగం తగ్గినట్టుగా అధికారులు తెలిపారు. 2018-19లో 384.3 లక్షల కేసుల లిక్కర్ ను రాష్ట్రంలో వినియోగిస్తే.. 2022-23లో 335.9 లక్షల కేసుల లిక్కర్ వినియోగిస్తున్నట్టు తేలింది. అలాగే 2018-19లో 277.1 లక్షల కేసుల బీరును వినియోగిస్తే.., 2022-23లో 116.7 లక్షల కేసులు బీరు మాత్రమే వినియోగించినట్టు అధికారులు తెలిపారు. 2018-19తో పోలిస్తే 2022-23లో 57.87శాతం తక్కువగా బీరు వినియోగించినట్టు వెల్లడించారు.

మరోవైపు రాష్ట్రంలో డ్రగ్స్, మత్తుపదార్థాలను నివారించడానికి, వాటి పంపిణీని అడ్డుకోవడానికి అధికారులు గట్టి దృష్టిపెట్టాలని సీఎం ఆదేశించారు. యూనివర్సిటీలు, కాలేజీలు, విద్యాసంస్థల వద్ద కచ్చితంగా టోల్ ఫ్రీ నంబర్ ఉండేలా హోర్డింగ్ స్ ఉంచాలన్నారు. డ్రగ్స్ నివారణ కార్యక్రమాలు, టోల్ ఫ్రీ నంబర్ పనితీరుపై ప్రతి జిల్లాలో ప్రతి 15 రోజులకోసారి మాక్ డ్రిల్ చేపట్టాలన్నారు. గనులు ఖనిజాల శాఖలో గత ఏడాదితో పోలిస్తే 26శాతం వృద్ధి నమోదైందని అధికారులు తెలిపారు. అలాగే రవాణాశాఖలో మెరుగైన విధానాలు తీసుకురావాలని సీఎం ఆదేశించారు.

## విశ్వవిద్యాలయ పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన స్వచ్ఛక్యాంపస్ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో వర్సిటీలో వివిధ కోర్సులో శిక్షణ పొందుతున్న సైనికోద్యోగులు భాగస్వాములయ్యారు. స్వయంగా శ్రమదానం చేసి వర్సిటీలో పలు ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సైనికోద్యోగులను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అభినందిచారు. వర్సిటీని పరిశుభ్రంగా తీర్చిదిద్దడంలో సైనికోద్యోగులు భాగం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను భాగస్వాములను చేస్తూ శ్రమదానం కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. యువత భాగస్వాములు కావడం వలన మెరుగైన ఫలితాలు సాధించడం వీలవుతుందన్నారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, విద్య విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు, శానిటేషన్-బ్యూటిఫికేషన్ విభాగం డీన్ డాక్టర్ ఉజ్వల్ కుమార్ ఘటక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మ్ రిజర్వ్ పోలీసు హెడ్ క్వార్టర్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా ఆర్మ్ రిజర్వ్ పోలీసు హెడ్ క్వార్టర్ కు విచ్చేసిన సందర్భంగా డిఎస్పీ పి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ గారికి రిజర్వ్ పోలీసు సిబ్బంది గౌరవ వందనం చేశారు.

అనంతరం రిజర్వ్ పోలీసు హెడ్ క్వార్టర్ లో ఉన్న వివిధ విభాగాలైన పరిపాలన భవనం, ఆయుధగారం, డాగ్ స్క్వాడ్, బీ.డీ టీం, మోటారు వాహనాలు, షాపింగ్ కాంప్లెక్స్, పోలీసు క్వార్టర్స్, కళ్యాణ మండపం, యూనిట్ మెడికల్ ఆసుపత్రి మరియు హోంగార్డ్ ఆఫీస్ లను సందర్శించారు. సంబంధిత విభాగ అధికారులను వారు చేస్తున్న విధులు గూర్చి ఎస్పీ గారికి వివరించారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు సంతృప్తి వ్యక్తం చేసి, ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ

(మిగతా 2లో)

## త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్: బొత్స



త్వరలో డీఎస్సీ డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విధానపరమైన నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. విజయవాడలో మీడియాతో మాట్లాడిన బొత్స పలు అంశాలపై స్పందించారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల బదిలీలపై సమీక్షించామని, త్వరలోనే బదిలీలపై ప్రభుత్వ నిర్ణయాన్ని వెలువరిస్తామన్నారు. దీనికోసం పారదర్శకమైన విధానాన్ని తీసుకురానున్నామని, ఇతర రాష్ట్రాల్లోని అంశాలను కూడా పరిశీలిస్తున్నామన్నారు.

ఏపీ కార్యనిర్వాహఖ రాజధానిగా విశాఖపట్నం అనేది తమ ప్రభుత్వ రాజధాని పాలసీ అని, దీనికోసం తాము ఏదీ డైవర్షన్ చెయ్యాల్సిన అవసరం లేదన్నారు. చంద్రబాబునాయుడు అమరావతిలో రాజధానిని కాపురం కోసం పెట్టారా? అంటూ ప్రశ్నించారు. అమరావతి రాజధాని అయితే చంద్రబాబు కాపురం హైదరాబాద్ లో ఎందుకు పెట్టారని, కాపురానికి, రాజధానికి సంబంధం లేదన్నారు. కొందరు నేతలు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కు సంబంధించి బాధ్యతా రాహిత్యంగా మాట్లాడారని, తాను ముందే చెప్పానని, ఈరోజు బిడ్డింగ్ తో అది స్పష్టమైందన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఉంచాలని తమ ప్రభుత్వం స్పష్టంగా చెబుతోందని, ప్రయివేటీకరణకు వ్యతిరేకమన్నారు.

టీడీపీ అధినేత చంద్రబాబు అధికారంలోకి వచ్చే అవకాశం లేదని, ఆయన చాలా మంచి నటుడని, మ్యానిపులేటర్ అన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల అంశంపై పరిశీలిస్తున్నామని, ముఖ్యమంత్రి జగన్ దీని పరిష్కారానికి ఆదేశాలిచ్చారన్నారు. రాగిజావను నిలిపేశామంటూ తప్పుడు

(మిగతా 2లో)

## పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వద్దు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వార్డులో రోడ్లు సరిగా స్వీపింగ్ చేయకపోవడంపై జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన భీమిలి జోన్ పరిధిలోని 1వ వార్డు తగరపలస లోని నగరపు వీధి, సర్వీస్ రోడ్డు, రాజా వీధి తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్లు, ప్రధాన గెడ్డలు సరిగా స్వీపింగ్ చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లు, ప్రధాన కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని ఆదేశించారు. వార్డులో భవన నిర్మాణ వ్యర్థాలు అధికంగా కనిపిస్తున్నాయని వాటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలన్నారు. ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ ఏ విధంగా జరుగుతుంది, తడి-పొడి చెత్త సేకరణ జరుగుతుందా అని స్థానికులను ఆరా తీశారు. తదుపరి భీమిలిలో పర్యటిస్తూ పారిశుధ్యం సరిగా నిర్వహించడం లేదని వెంటనే పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఫుట్ బాల్ స్టేడియం, గంట స్తంభం మార్కెట్ ను ఆధునికరించాలని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకురాగా అంచలంచలుగా ఆధునీకరణ పనులు చేపడతామన్నారు. సీతకొండ, అప్పుఘర్, తారకరామా పార్కు, వైఎంసిఎ, జివిఎంసి స్విమ్మింగ్ పూల్, మత్స్యదర్శని, ఆర్కే బీచ్ బస్ స్టాప్ తదితర ఖాళీ ప్రాంతాలలో ఉన్న స్థలాలను వెండింగ్ జోన్ గా ఏర్పాటుకు స్థల పరిశీలన కమిషనర్ చేశారు.

ఈ పర్యటనలో అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, పట్టణ ప్రణాళిక అధికారి సునీత, జోనల్ కమిషనర్లు బి రాము, కనకమహాలక్ష్మి, విజయ లక్ష్మి, పర్యవేక్షక ఇంజనీర్ శ్యాంసన్ రాజు, ఏసీపీ శ్రీనివాసరావు, సహాయక ఇంజనీర్ మత్స్య రాజు, డిసిపిలు, సహాయక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ ఉద్యోగులను గుర్తించి, వారికి స్ఫూర్తిగా నిలిచేందుకు జాతీయ సివిల్ సర్వీసెస్ రోజును జరుపుకుంటున్నాము అని జాయింట్ కలెక్టర్ కె.యస్. విశ్వనాథన్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ సమావేశమందిరం నందు 16వ జాతీయ సివిల్ సర్వీసెస్ రోజు ను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోని వివిధ పబ్లిక్ సర్వీస్ విభాగాలలో నిమగ్నమై ఉన్న అధికారుల పనిని గుర్తించేందుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 21న దీనిని పాటిస్తారన్నారు. పౌర సేవకులు దేశం యొక్క పరిపాలనా యంత్రాంగాన్ని సమిష్టిగా మరియు పౌరులకు సేవ చేయాలనే అంకితభావంతో నడపాలనేది కూడా ఈ రోజు ప్రధాన అంశమన్నారు. మనకు తెలిసినట్లుగా సివిల్ సర్వీస్ అనేది దేశ ప్రభుత్వం యొక్క ప్రజా పరిపాలనకు బాధ్యత వహించే సేవ అన్నారు . అనంతరం 16వ

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

## చందనోత్సవ నిబంధనలు

పార్కింగ్ చేసుకొని డౌన్ హిల్ వద్ద దేవేస్థానం వారు ఏర్పాటు చేసిన ఉచిత బస్సుల లో ప్రయాణం చేసి కొండపైకి వెళ్ళవలెను

అడవివరం జంక్షన్ వద్ద విశాలమైన రోడ్లు మరియు పార్కింగ్ ప్రదేశాలు ఉన్నందున భక్తులు సాధ్యమైనంత వరకు అడవివరం జంక్షన్ చేరుకోవలసినదిగా విజ్ఞప్తి.

చందనోత్సవం సందర్భంగా ఈనెల 23 వ తేది న పెందుర్తి వేపగుంట వైపు నుండి మరియు గోపాలపట్నం వైపు నుండి సింహాచలం మీదుగా హనుమంతవాక వెళ్ళవలసిన వాహనదారులు అలాగే శొంఠియం వైపు వెళ్ళవలసిన వాహనదారులు అందరూ కూడా దయచేసి మీరు ఎన్ఏడి,తాటిచెట్లపాలెం, మద్దిలపాలెం మీదగా ప్రయాణించవలసిందిగా కోరుచున్నాము

సబ్బవరం మరియు కొత్త వలస వైపు నుండి వాహనాలలో వచ్చే భక్తులు పెందుర్తి, అక్కిరెడ్డిపాలెం, జుత్తాడ మరియు దువ్వ పాలెం జంక్షన్ మీదుగా అడవివరం చేరుకోనవలెను.

చందనోత్సవం సందర్భంగా విధులకు హాజరు అయ్యే పోలీసు మరియు అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బంది యొక్క ద్విచక్ర వాహనాలు కొండ దిగువన గల సింహాచలం హై స్కూల్ గ్రౌండ్ వద్ద కేటాయించబడిన ప్రత్యేక పార్కింగ్ ప్రదేశములలో నిలుపుకొని ఉచిత %=ుజ% బస్సులలో కొండ మీదకు చేరుకోవలెను. కొండ మీదకు ద్విచక్ర వాహనములు అనుమతించబడవు.

భక్తుల కొరకు దేవస్థానము వారు ఏర్పాటుచేసిన వాహనములు తప్ప మరియే ఇతర వాహనములు చందనోత్సవం సందర్భంగా కొండమీదకు అనుమతించబడవు.

సింహాచలం పరిసర ప్రాంతంలో నివసించే ప్రజలందరికీ పోలీసు వారి యొక్క విన్నపము ఏమనగా దయచేసి ఈనెల 23 వ తేది న అత్యఅవసరం అయితే తప్పించి వాహనములలో కొండ దిగుభాగమున అనగా ఓల్డ్ గోసాల నుంచి అడవివరం కు వరకు ప్రయాణం చేయవద్దు. అత్యవసరం అయినప్పుడు మీ యొక్క ఆధార్ కార్డు పోలీసువారికి చూపించి ప్రయాణం చేయవచ్చును. దయచేసి ప్రజలందరూ కూడా పోలీసు వారికి సహకరించవలసిందిగా కోరుచున్నాము.

### ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు హెడ్ క్వార్టర్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ మురళీకృష్ణ

(పరిపాలన) శ్రీ బి.విజయభాస్కర్, ఇన్స్పెక్టర్లు: అర్.వి.వి.ఎస్.ఎస్. చంద్రశేఖర్, బి.రామకృష్ణారావు, ఎం.సతీష్, కె.వెంకట్రావు, ఎం.టి.ఓ ఎం. ఆదినారాయణ మరియు ఇతర ఆర్మ్డ్ రిజర్వ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్: బొత్స

ప్రచారం చేస్తున్నారంటూ ఖండించారు. పరీక్షలు, ఒంటిపూట బడులను దృష్టిలో పట్టుకొని విద్యార్థులకు చిక్కిలిస్తున్నట్లు చెప్పారు.

### ఘనంగా జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవం

జాతీయ సివిల్ సర్వీసెస్ రోజు సందర్భంగా అధికారులు , కలెక్టరేట్ ఉద్యోగుల చేత జాయింట్ కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ శ్రీనివాస మూర్తి , సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ రమణ మూర్తి, కలెక్టరేట్ పరిపాలన అధికారి, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

### సిమ్మన్న సాహిత్య సేవపై నాయుడుకు పీహెచ్‌డీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వ విద్యాలయం తెలుగు శాఖ గౌరవ ఆచార్యులు వెలమ ల సిమ్మన్న భాషా సాహిత్య సేవ అనే సిద్ధాంత గ్రంథం సమర్పించిన సబ్బవరం డిగ్రీ కళాశా ల తెలుగు అధ్యా పకుడు పాదిలాపు గోపాల నాయుడుకు ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం డాక్ట రేట్ పట్టా ప్ర దానం చేసింది పరిశోధ కుడు గోపాల నాశయుణ్ణి బహు గ్రంథకర్త ఆచార్య వెలమల సిమ్మ న్న ను పలువురు సాహితీ వేత్తలు విశ్వ విద్యాలయ ఆచార్యులు అభినందించారు

## స్థాయీ సంఘం సమావేశంలో ఒక్క అంశం మినహా అన్నీ ఆమోదం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సమావేశం శుక్రవారం స్టాండింగ్ కమిటీ చైర్పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జివిఎంసి స్థాయీ సంఘ సమావేశ మందిరంలో నిర్వహించారు. స్థాయీ సంఘం అజెండాలో 97 అంశాలు పొందుపరచగా, అందులో 96 అంశాలు ఆమోదం పొందాయని, మిగిలిన ఒక్క అంశానికి వాయిదా వేయడం జరిగిందని చైర్పర్సన్ తెలిపారు. అందు ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి దాదాపు రూ.1395.50 లక్షలకు పనులను మెకానికల్ విభాగంలో వాహనాల మరమ్మత్తులు మొదలైన వాటికి దాదాపు రూ.65.76 లక్షలు, ప్రజారోగ్యపు విభాగానికి సంబంధించి దాదాపు రూ.307.00 లక్షలకు ఆమోదించడం జరిగిందని, 43వ అంశం వాయిదా వేయడం జరిగిందని చైర్పర్సన్ తెలిపారు.

ఈ సమావేశంలో స్థాయి సంఘం సభ్యులతో పాటు అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసి రావు, ఎగ్జమినర్ ఆఫ్ అక్కౌంట్స్ సి వాసుదేవ రెడ్డి, డిసి(రెవెన్యూ) ఫణిరాం, జోనల్ కమిషనర్లు ఆర్ జి వి కృష్ణ, సింహాచలం, మల్లయ్య నాయుడు, కార్యనిర్వాహక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 1న డెల్టా కాలువలకు నీటి విడుదల

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం ప్రకారం గతేడాది ఖరీఫ్ సీజన్‌కు జూన్ 1న డెల్టా కాలువలకు నీటిని విడుదల చేశామని.. ఈ ఏడాది కూడా జూన్ 1న నీటిని విడుదల చేయాలని నీటిపారుదల సలహా మండలి (ఐఏబీ) సమావేశంలో నిర్ణయించినట్లు కాకినాడ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి డా. సీదిరి అప్పలరాజు తెలిపారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానందహాల్‌లో కలెక్టర్ డా. కృతికా శుక్లా అధ్యక్షతన నీటిపారుదల సలహా మండలి సమావేశంతో పాటు కాకినాడ జిల్లా సమీక్షా కమిటీ (డీఆర్‌సీ) సమావేశం మంత్రి డా. సీదిరి అప్పలరాజు అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, కాకినాడ ఎంపీ వంగా గీత, జెడ్‌పీ ఛైర్‌పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు, కలెక్టర్ డా. కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్.మహేష్ కుమార్ తదితరులతో కలిసి జిల్లాలో వివిధ కార్యక్రమాల అమలు పురోగతిని సమీక్షించారు.

శాసన మండలి సభ్యులు చిక్కాల రామచంద్రరావు, ఐ.వెంకటేశ్వరరావు, అనంత ఉదయ్ భాస్కర్‌బీ కాకినాడ రూరల్, అర్బన్, జగ్గంపేట, పెద్దాపురం శాసనసభ్యులు కురసాల కన్నబాబు, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, జ్యోతుల చంటిబాబు, నిమ్మకాయల చిన్నరాజాప్ప తదితరులు హాజరైన సమావేశంలో ప్రధానంగా ఖరీఫ్-2023కు సాగునీటి ప్రణాళిక, కాలువల వ్యవస్థ మరమ్మతులు, అభివృద్ధిబీ ఏలేరు వ్యవస్థ పనులు, రబీ ధాన్యం సేకరణ, వేసవి తాగునీటి ప్రణాళిక, ఆసుపత్రుల్లో వైద్య సేవలు తదితరాలపై చర్చ జరిగింది. తొలుత జల వనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ జి.శ్రీనివాసరావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఖరీఫ్-2023కు భారీ, మధ్యతరహా, మైనర్ ప్రాజెక్టుల కింద ఆయకట్టు స్థిరీకరణ స్థితిగతులను వివరించారు. గోదావరి తూర్పు డెల్టా (పిఠాపురం బ్రాంచి కెనాల్‌తో సహా), ఏలేరు, పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 2,98,491 ఎకరాలకుబీ పంపా, సుబ్బారెడ్డి సాగర్ ద్వారా 21,905 ఎకరాలకుబీ చిన్నతరహా నీటిపారుదల ప్రాజెక్టుల ద్వారా 53,598 ఎకరాల పూర్తి ఆయకట్టుకు సాగునీరు అందించనున్నట్లు ప్రతిపాదించినట్లు తెలిపారు. అదే విధంగా వివిధ నియోజకవర్గాల్లో రూ. 3.93 కోట్లతో ఆపరేషన్, మెయింటెనెన్స్ పనులు చేపట్టనున్నట్లు వివరించారు. కాలువల మూసివేత సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ అత్యంత ప్రాధాన్యమున్న పనులను పూర్తిచేయాలని సభ్యులు కోరగా కలెక్టర్ డా. కృతికా శుక్లా.. నామినేషన్ పద్ధతిలో పనులు కేటాయించి నీటి విడుదల నాటికి కాలువ వ్యవస్థలను పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉంచనున్నట్లు వెల్లడించారు. గుర్రపుడెక్క, పూడిక తొలగింపుతో పాటు ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

రబీ సీజన్‌కు సంబంధించి బోండాలు రకం ధాన్యం కొనుగోళ్లపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానమిస్తూ మంత్రి సీదిరి అప్పలరాజు.. రైతు భరోసా కేంద్రాల ద్వారా అత్యంత పారదర్శకంగా, దళారుల ప్రమేయం లేకుండా ధాన్యం కొనుగోలు జరుగుతోందని.. బోండాలు రకం ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని మంత్రి దాడిశెట్టి రాజా స్పష్టం చేశారు. వేసవి తాగునీటి ప్రణాళికపై జరిగిన చర్చ సందర్భంగా ఇప్పటికే 15 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులకు గాను 10 చెరువులను పూర్తిస్థాయిలో నింపామని.. మిగిలిన చెరువులను వారం రోజుల్లో నింపడం పూర్తవుతుందని గ్రామీణ నీటి సరఫరా అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఎద్దడి అనేది లేకుండా చూడాలని.. ఫిర్యాదులు ఏవైనా ఉంటే వెంటనే స్పందించి, పరిష్కరించేలా క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని సిద్ధంగా ఉంచాలన్నారు.

పిఠాపురం టౌన్ కెనాల్ ఆధునికీకరణ పనులతో పాటు శివారు భూములకు సైతం సాగునీరు అందేలా చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఎంపీ వంగా గీత సమావేశంలో చర్చించారు. కాలువల మూసివేత సమయంలో ప్రణాళికాయుతంగా చేపట్టాల్సిన పనులు, వేసవిలో స్వచ్ఛమైన తాగునీటి సరఫరాకు తీసుకోవాల్సిన చర్యలపై కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు మాట్లాడగా.. ఏలేరు వ్యవస్థ కింద చేపట్టాల్సిన పనులపై జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు మాట్లాడారు. ఎమ్మెల్సీలు చిక్కాల రామచంద్రరావు, ఐ.వెంకటేశ్వరరావు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప.. తాగు, సాగునీరు, ఆర్‌బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు, నాటుసారా, గంజాయి ఆనవాళ్లు తదితరాలపై అడిగిన ప్రశ్నలకు మంత్రులు, అధికారులు సమాధానమిచ్చారు. కాకినాడ జిల్లాలో గంజాయి, నాటుసారాను పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యకలాపాలతో సంబంధమున్న వారికి పరివర్తన కార్యక్రమం ద్వారా ప్రత్యామ్నాయ జీవనోపాధి చూపిస్తున్నట్లు ఇన్‌ఛార్జ్ మంత్రి సీదిరి అప్పలరాజు వివరించారు. ఇవి మంచి ఫలితాలు ఇస్తున్నట్లు వెల్లడించారు.

ప్రత్యేక చొరవచూపి రబీలో సీలేరు నుంచి 20 టీఎంసీల నీటిని బైపాస్ ద్వారా ఇచ్చి సాగునీటికి ఇబ్బందులు లేకుండా చేసిన గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు తీర్మానం చేయగా.. సభ్యులు ఆమోదం తెలిపారు. సమావేశంలో డీఆర్‌వో కె.శ్రీధర్‌రెడ్డి, జెడ్‌పీ సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ, కాకినాడ ఆర్‌డీవో బీవీ రమణ, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శనివారం 22-04-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం వసంత రుతువు
వైశాఖ మాసం

పంచాంగం

తిథి : శు. విదియ ఉ. 08.03
నక్షత్రం : కృత్తిక రా. 11.53
వర్జ్యం : ఉ. 11.39 ల 01.17


సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.
సెల్ : 9440537607

## 1.40 కోట్ల రూపాయలతో నిర్మించిన రహదారిని ప్రారంభించిన అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ అనకాపల్లి 82 వ వార్డు పూడిమడక మార్గంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద 1.40 కోట్ల రూపాయలు తో నిర్మించిన రహదారిని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రధాన రహదారిని కోటి రూపాయలు ఆర్ అండ్ బి, 40 లక్షలు రూపాయలు జీవీఎంసీ నిధులతో నిర్మించారు. నియోజవర్గం అభివృద్ధిలో భాగంగా స్థానిక కొప్పాక రోడ్డు సుంకరమెట్ట రోడ్డు, సుంకరమెట్ట నుండి శంకరం రోడ్డు 16 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఇప్పటికే సబ్బవరం జాతీయ రహదారి పనులు సాగుతున్నాయని అన్నారు. నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బివి సత్యవతి మాట్లాడుతూ అనకాపల్లి శాసనసభ్యుడు మంత్రి అమర్నాథ్ అనకాపల్లి నియోజకవర్గంను మోడల్ నియోజకవర్గంగా రూపొందించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు అన్నారు. కార్యక్రమంలో వైసిపి అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటిజానకిరామరాజు, వైసిపి నాయకులు కొణతాల మురళీకృష్ణ , డాక్టర్ రామ్మూర్తి, జాజుల రమేష్, కేయం నాయుడు , పలక రాము, గైపూరి రాజు, కోన ఉమా, డివిపి రాజు, పేత కం శెట్టి జగన్ మోహన్ రావు, సకల గోవిందా, జి రమేష్ గుప్తా , కే సతీష్, వైసిపి మహిళా నేత రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు

# హిమగిరుల్లో ఆధ్యాత్మిక సిరులు

### రేపటి నుంచి తెరుచుకోనున్న చార్‌ధామ్ ఆలయాలు

మహిమాన్విత పుణ్యసిరులు.. తరతరాల తపోవనులు.. మన హిమగిరులు. ఇక్కడి పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ముఖ్యమైనవి ఉత్తరాఖండ్‌లోని గంగోత్రి, యమునోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్. వీటి సందర్శనే చార్‌ధామ్ యాత్రగా పిలుస్తారు. జీవితంలో ఒక్కసారైనా ఈ యాత్ర చేయాలనుకుంటారు ఎంతోమంది. సుమారు 12,000 అడుగుల ఎత్తున పర్వతాల వెంట సాగే ఈ యాత్ర ఆధ్యాత్మిక యాత్ర మాత్రమే కాదు సాహసయాత్ర కూడా. హిందూ మతంలోని ముఖ్యమైన శైవం, వైష్ణవం, శాక్తేయం మూడూ కలిసి ఉంటాయి చార్‌ధామ్‌లో. ఏటా అక్షయ తృతీయ నుంచి దీపావళి మర్నాడు వచ్చే యమద్వితీయ వరకు ఆరు నెలలు ఈ ఆలయాలను భక్తుల కోసం తెరుస్తారు. మిగతా కాలం అక్కడంతా మంచుకప్పేసి ఉంటుంది. ఎండాకాలంలో మంచు దుప్పటిని తొలగించుకునే హిమశిఖరాలను చూడడం అనిర్వచనీయమైన అనుభూతి. ఈనెల 22న యమునోత్రి, గంగోత్రి ఆలయాలను తెరుస్తారు. 25న కేదార్‌నాథ్, 27న బద్రీనాథ్ ఆలయాలను తెరుస్తారు. ముందుగా ఉత్తరాఖండ్ టూరిజం శాఖ వెబ్‌సైట్లో పేర్లు నమోదు చేసుకోవాలి. యాత్రికులకు రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ (ఆర్ఎఫ్ఐడీ) కార్డులు జారీచేస్తారు.

**మొదట యమునోత్రికి**

హరిద్వార్ నుంచి యాత్రికులు మొదట యమునోత్రికి వెళ్తారు. డేహ్రాడూన్, ముస్సోరీల మీదుగా జానకిఛట్టి వరకు వాహనాలు వెళ్తాయి. అక్కడి నుంచి 8 కిమీ కాలినడకన యమున జన్మస్థలమైన యుమునోత్రికి చేరుకుంటారు. గుర్రాలు, డోలీల్లోనూ వెళ్లొచ్చు. కాలిబాట ఒక్కోచోట 10-20 అడుగులే ఉంటుంది. వెళ్లేవారు, వచ్చేవారితోపాటు వచ్చిపోయే గుర్రాలను దాటుకుంటూ ముందుకు సాగాలి. ఒకవైపు వందల అడుగుల ఎత్తున పర్వతముంటే, మరోవైపు లోయ. అందులో యమున ఉధృతంగా సాగిపోయే దృశ్యం కనువిందు చేస్తుంది.



యమునా మందిరం వద్ద వేడినీటి కుండాలు ఉంటాయి.

**గంగ జన్మస్థలం గంగోత్రి**

గంగానది జన్మస్థలం గంగోత్రి. హిమాలయాల్లో పుట్టి, ఎన్నో ఉపనదులను కలుపుకొని 2,500 కి.మీ దూరం ప్రయాణించి పశ్చిమ బెంగాల్లోని గంగాసాగర్ వద్ద బంగాళాఖాతంలో కలుస్తుంది. జానకిఛట్టి నుంచి 36 కి.మీ మేర దిగువకు ప్రయాణించి బార్కోట్‌కు, అక్కడి నుంచి 100 కిమీ ఎగువకు ప్రయాణించి పర్వతాలను అధిరోహిస్తే ఉత్తర కాశీ జిల్లా కేంద్రం వస్తుంది. మరో 50 కిమీ వాహనాల్లోనే పర్వతాల మీదుగా ప్రయాణిస్తే గంగోత్రి చేరుకోవచ్చు. ధవళవర్ణంలో మెరిసిపోయే గంగాదేవి ఆలయం దర్శనమిస్తుంది. ఇక్కడ రాత్రి ఉష్ణోగ్రత సున్నా డిగ్రీలకు పడిపోతుంది. నిజానికి గంగ జన్మస్థలం గంగోత్రి నుంచి 17 కిమీ దూరంలోని గోముఖ్. క్లిష్టమైన ఈ ప్రాంతానికి వెళ్లడం కష్టం. సాహసికులు, పర్వతారోహకులు తప్ప సాధారణ యాత్రికులు అక్కడకు వెళ్లరు.

**జ్యోతిర్లింగక్షేత్రం కేదార్‌నాథ్**

దేశంలోని 12 జ్యోతిర్లింగ శైవక్షేత్రాల్లో పదకొండోది కేదార్‌నాథ్. గంగోత్రి నుంచి ఉత్తరకాశీ మీదుగా రుద్రప్రయాగ్.. అక్కడి నుంచి గుప్తకాశీ, తెహ్రీ డ్యాం మీదుగా గౌరీకుండ్ వరకు వాహనాలు వెళ్తాయి. తర్వాత కాలినడకన లేదా గుర్రాలు, డోలీల మీద 14 కిమీ దూరంలోని కేదార్‌నాథ్ చేరుకోవాలి. మందాకిని నది వెంబడి సాగే ఈ ఇరుకైన మార్గంలో ఒక్కోసారి మంచు పేరుకుపోతుంది. కేదార్‌నాథ్ ఆలయాన్ని పాండవులు నిర్మించారని భక్తుల నమ్మకం. ఆదిశంకరాచార్యులు ఇక్కడే శివైక్యమయ్యారని చెబుతారు. 2013 వరదల తర్వాత ఇక్కడ 12 అడుగుల ఎత్తైన ఆదిశంకరుల విగ్రహాన్ని ప్రతిష్ఠించి ధ్యానమందిరాన్ని నిర్మించారు.

**అలకనంద ఒడ్డున బద్రీనాథ్**

కేదార్‌నాథ్ నుంచి 75 కిమీ మేర కిందకు దిగి, తిరిగి జోషీమఠ్ వైపు అలకనందా నది వెంబడి వాహనాల్లో పర్వతాల పైకి ప్రయాణించాలి. ఎత్తైన నారాయణ పర్వతం పాదాల చెంత ఠీవీగా నిలుచుని ఉండే బద్రీనాథ్ ఆలయ గోపురం ఆకట్టుకుంటుంది. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నపుడు తెలుగువాడైన గణపతి స్థపతితో ఈ గోపురాన్ని పునర్నిర్మింపజేశారు. ఆలయం పక్కనే ఉండే నారద్‌కుండ్, తప్త్‌కుండ్ అనే వేడి నీటి కుండాల్లో స్నానం చేసి బద్రీనారాయణుడిని దర్శించుకుంటారు.

**ఈ జాగ్రత్తలు అవసరం**

మైదాన ప్రాంతాల్లో నివసించే వారు హిమాలయాల వాతావరణాన్ని తట్టుకోవడం కష్టమే. ఇక్కడ ఒక్కసారిగా కుంభవృష్టి.. ఆకస్మిక వరదలు.. ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోవడం చాలా మామూలు విషయం.

కొండచరియలు విరిగిపడడం సర్వ సాధారణం. ఒక్కోసారి మరమ్మతులకు రోజులు పట్టొచ్చు. యాత్రికులు బస్సుల్లోనే గడపాల్సి రావొచ్చు.

జ్వరం, జలుబు, ఒంటినొప్పులు, విరేచనాలకు వాడే సాధారణ మందుల్ని, నిల్వ ఉండే ఆహార పదార్థాలను, ఉన్ని దుస్తులు, రెయిన్‌కోట్, టార్చ్‌లైట్, గొడుగు, బూట్లు, ఛార్జర్ తీసుకెళ్లాలి.

ఘాట్‌రోడ్డులో ప్రయాణాలు పడనివారు, లోయల వెంట ప్రయాణాలంటే భయపడేవారు, బలహీన మనస్కులు, ఆస్తమా రోగులు, హృద్రోగులు, కీళ్ల నొప్పులు ఉన్నవారు, ఏడేళ్ల లోపు చిన్నారులు, వృద్ధులకు ఈ యాత్ర కష్టంగా ఉంటుంది.

**ప్రధాన అర్చకుడిగా తెలుగువ్యక్తి**

కేదార్‌నాథ్ ఆలయంలో ప్రధాన అర్చకుడిగా ఈసారి తెలంగాణలోని నారాయణఖేడ్ (కర్ణాటక సరిహద్దు)కు చెందిన శివలింగ స్వామి అవకాశం పొందారు. పదిహేనో ఏటనే గురుకృపకు పాత్రుడై కేదార్‌నాథ్ చేరిన ఆయన.. నిబద్ధత, కఠోర శ్రమ, గురువు ఆశీస్సులతో ఈ స్థాయికి చేరుకున్నారు. జగద్గురువు ఆదిశంకరాచార్యులు నియమానుసారం ఈ క్షేత్రంలో అర్చకులుగా దక్షిణాది ముఖ్యంగా కర్ణాటకకు చెందిన వీర శైవ లింగాయత్‌లను నియమిస్తారు. బద్రీనాథ్ ఆలయ అర్చకులుగా కేరళకు చెందిన నంబూద్రీలు వ్యవహరిస్తారు.

**హెలికాప్టర్ సేవలు**

డేహ్రాడూన్ నుంచి యమునోత్రికి, మర్నాడు యమునోత్రి నుంచి గంగోత్రికి, ఆ మరుసటి రోజు కేదార్‌నాథ్‌కు, అక్కడి నుంచి బద్రీనాథ్‌కు చేరవేయడానికి హెలికాప్టర్ సర్వీసు ఉంటుంది. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. గౌరీకుండ్ నుంచి కేదార్‌నాథ్ వరకు హెలికాప్టర్లు తిరుగుతాయి. ప్యాకేజీల వివరాలు ఉత్తరాఖండ్ టూరిజం శాఖ వెబ్‌సైట్‌లో లభిస్తాయి.

**రైలు, బస్సు, విమాన సర్వీసులు**

హరిద్వార్‌కు రైలు, బస్సు, డేహ్రాడూన్‌కు విమాన సర్వీసులు ఉంటాయి. హిమాలయాలకు ముఖద్వారం హరిద్వార్. తన పూర్వీకులకు ముక్తి ప్రసాదించేందుకు భగీరథుడు గంగను భువి పైకి తెచ్చింది ఇక్కడేనని పురాణ కథనం. గంగ ఒడ్డున ఉండే హరికి పౌరీ వద్ద నిత్యం గంగా హారతి జరుగుతుంది. హరిద్వార్ నుంచి రుషికేశ్ 16 కిలోమీటర్లు. అక్కడి నుంచే యాత్ర ప్రారంభమవుతుంది. ఆర్టీసీ, ప్రైవేటు మినీ బస్సులు ఉంటాయి. ప్రైవేటు వాహనాలను సొంతంగా మాట్లాడుకుని కూడా వెళ్లొచ్చు. నాలుగు ధామాలను చూడాలంటే కనీసం 10 రోజులపాటు 1200 కి.మీ మేర ప్రయాణించాలి. ఏప్రిల్, మే, జూన్ నెలలు యాత్రకు అనుకూలమైనవి. జులై నుంచి వర్షాలు, నవంబరు నుంచి చలి ప్రభావం ఉంటాయి.

విశాఖ సమాచారమ్

శనివారం 22-04-2023

# మజ్జిగ - మహా పానీయం

"మంచుకొండల్లో పాలు తోడుకోవు. అందుకని, అక్కడ పెరుగుగానీ, దాన్ని చిలికిన మజ్జిగ గానీ దొరికే అవకాశలు ఉండవు. ఈ కారణంగా, కైలాసంలో ఉండే పరమ శివుడికి, మజ్జిగ తాగే అల వాటు లేకపోవటాన ఆయన నీలకంఠుడయ్యాడు. "

" పాల సముద్రంలో నివసించే విష్ణుమూర్తికి మజ్జిగ ఎటు తిరిగీ దొరకవు కాబట్టే, ఆయన నల్లని వాడయ్యాడు. "

"స్వర్గంలో 'సుర' తప్ప మజ్జిగ దొరకవు కాబట్టి, ఇంద్రుడు బలహీనుడు అయ్యాడు. "

"మజ్జిగతాగే అలవాటే గనక ఉంటే, చంద్రుడుకి క్షయ వ్యాధి, వినాయకుడికి పెద్ద పొట్ట, కుబేరుడికి కుష్టురోగం, అగ్నికి కాల్చే గుణం ఇవన్నీ వచ్చేవే కాదు"

యోగ రత్నాకరం అనే వైద్యగ్రంథంలో ఈ చమత్కార విశ్లేషణ కనిపిస్తుంది.

మజ్జిగ తాగేవాడికి ఏ వ్యాధులూ కలగవనీ, వచ్చిన వ్యాధులు తగ్గి, తిరిగి తలెత్తకుండా ఉంటాయనీ, "విషదోషాలు", "దుర్బలత్వం", "చర్మరోగాలు", "క్షయ", "కొవ్వు", "అమిత వేడి" తగ్గిపోతాయనీ, శరీరానికి మంచి వర్చస్సు కలుగుతుందనీ దీని భావం. అక్కడ దేవతల కోసం అమృతాన్నీ, ఇక్కడ మానవుల కోసం మజ్జిగనీ భగవంతుడు సృష్టించాడట!

వేసవి కాలాన్ని మనం మజ్జిగతోనే ఎక్కువగా గడిపేందుకు ప్రయత్నించాలి. తోడుపెట్టినందు వలన పాలలో ఉండే పోషక విలువలన్నీ మజ్జిగలోనూ పదిలంగా ఉండటంతో పాటు, అదనంగా "లాక్టో బాసిల్లై" అనే "మంచి బాక్టీరియా" మనకు దొరుకుతుంది. పాలలో ఈ ఉపయోగకారక బాక్టీరియా ఉండదు.

అందుకని, వయసు పెరుగు తున్నకొద్దీ మజ్జిగ అవసరం పెరుగుతుంది. ఫ్రిజ్జులో పెడితే మజ్జిగలోని ఈ బాక్టీరియా నిరర్థకం అవుతుంది. అందుకని అతి చల్లని మజ్జిగ తాగకూడదు.

చిలికినందువలన మజ్జిగకు తేలికగా అరిగే గుణం వస్తుంది. అందుకని పెరుగుకన్నా మజ్జిగ మంచిది.

వేసవి కోసం ప్రత్యేకం "కూర్చిక పానీయం"

ఒక గ్లాసు పాలు తీసుకొని, కాచి చల్లార్చి అందులో రెండుగ్లాసుల పుల్లని మజ్జిగ కలపండి. ఈ పానీయాన్ని 'కూర్చిక' అంటారు. ఇందులో "పంచదార" గానీ, "ఉప్పు" గానీ కలపకుండానే తాగవచ్చు. "ధనియాలు", "జీలకర్ర", "శొంఠి" ఈ మూడింటినీ 100 గ్రాముల చొప్పున దేనికదే మెత్తగా దంచి, మూడింటినీ కలిపి తగినంత "ఉప్పు" కూడా చేర్చి, దాన్ని ఒక సీసాలో భద్రపరచుకోండి. "కూర్చిక"ను తాగినప్పుడల్లా, అందులో దీన్ని ఒక చెంచా మోతాదులో కలిపి తాగండి. వడదెబ్బ కొట్టదు. పేగులకు బలాన్నిస్తుంది. జీర్ణకోశ వ్యాధులన్నింటికీ ఇది మేలు చేస్తుంది. వేసవిలో కలిగే జలుబుని నివారిస్తుంది.

వడదెబ్బ కొట్టని పానీయం "రసాల" పెరుగు మీద తేరుకున్న నీళ్ళు, పాలు కలగలిపి ఆరోగ్యకరమైన "రసాల" అనే పానీయాన్ని "భీముడు" తయారు చేశాడని "భావప్రకాశ" వైద్య గ్రంథంలో ఉంది. అరణ్యవాసంలో ఉన్నప్పుడు, పాండవుల దగ్గరకు శ్రీ కృష్ణుడు వస్తే, భీముడు స్వయంగా దీన్ని తయారు చేసి వడ్డించాడట! ఇది దప్పికని పోగొట్టి వడదెబ్బ తగలకుండా చేస్తుంది కాబట్టి, ఎండలో తిరిగి ఇంటికి వచ్చిన వారికి ఇచ్చే పానీయం ఇది. తన ఆశ్రమాన్ని సందర్శించటానికి శ్రీరాముడు వచ్చినప్పుడు భరద్వాజ మహర్షి రాముని గౌరవార్థం ఇచ్చిన విందులో రసాల కూడా ఉంది. భావ ప్రకాశ వైద్య గ్రంథంలో దీన్ని ఎలా తయారు చేసుకోవాలో వివరంగా ఇచ్చారు

ఎండలోకి వెళ్లబోయే ముందు దీన్ని తాగండి

చక్కగా "చిలికిన మజ్జిగ" ఒక గ్లాసునిండా తీసుకోండి. అందులో ఒక "నిమ్మకాయ రసం", తగినంత "ఉప్పు", "పంచదార", చిటికెడంత "తినేసోడాఉప్పు" కలిపి తాగి అప్పుడు ఇంట్లోంచి బయటకు వెళ్లండి వడదెబ్బకొట్టకుండా ఉంటుంది. మరీ ఎక్కువ ఎండ తగిలిందనుకొంటే తిరిగి వచ్చిన తరువాత ఇంకోసారి త్రాగండి.

ఎండలో ప్రయాణాలు చేయవలసి వస్తే, ఒక సీసానిండా దీన్ని తయారు చేసుకొని వెంట తిసుకెళ్లండి. మాటిమాటికీ తాగుతూ ఉంటే వడదెబ్బ కొట్టదు.

# రాజధాని గాఅమరావతికే తెలుగుదేశం కట్టుబడి ఉంది



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పరిశ్రమల ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ విశాఖ రాజధాని అనుకూలమా ప్రతికూలమా అని పదే పది సార్లు నాలుగు సంవత్సరాల నుంచి సాగదీస్తున్నారే తప్ప తెలుగుదేశం పార్టీ మాత్రం అమరావతికి కట్టుబడి ఉందన్న విషయాన్ని కూడా తెలుసుకోకుండా అజ్ఞానంగా మాట్లాడటం అమర్నాథ్ కే చెల్లిందని, అమర్ ప్రకటనలకే తప్ప చేతల మంత్రి కాదని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు మంత్రి అమరనాథ పై విరుచుకుపడ్డారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు ఒక్క పరిశ్రమ తీసుకువచ్చిన దాకాలు లేవని విశాఖపట్నంలో గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్టు పెట్టి రెండు నెలలు కావస్తున్నా దానిపై ప్రతినెల సిఎస్ సమీక్ష చేస్తారని గొప్పలు చెప్పిన మంత్రి ఒక సమావేశం నిర్వహించలేదని ఆరంభ సూరత్వమే తప్ప కార్యాచరణ మంత్రి కానే కాదనినాగ జగదీష్ ఎద్దేవా చేశారు. వివేకానంద హత్య కేసు తాడేపల్లికి చుట్టుకుంటుందని గమనించి మంత్రులతో సలహాదారులతో సమీక్ష సమావేశాలు పెట్టి ఈ గండం నుండి ఎలా గొట్టెక్కలో డీజీపీ తో సమీక్ష చేసిన ముఖ్యమంత్రి శ్రీకాకుళం జిల్లా మూలపేట పోర్టు శంకుస్థాపన కార్యక్రమంలో సెప్టెంబర్ నుండి విశాఖలో కాపురం పెడతారని ఇప్పటికీ ఆరుసార్లు ప్రకటన చేశారని ఏ ఒక్క ప్రకటన నిజం కాలేదని ముఖ్యమంత్రి ఎక్కడ కాపురం పెట్టిన ఉత్తరాంధ్ర ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని, ప్రశాంతమైన విశాఖపట్నం ను గంద్రగోళం,భూకబ్జాలు,అరాచకాలు, దోపిడీలు,అన్యాయాలు, జరుగుతాయని భయాందోళన లో ప్రజలు ఉన్నారని నాగ జగదీష్ అన్నారు. జగన్ చెప్తే చేస్తాడు పారదర్శకంగా ఉంటాడని విశ్వనీయతకు నిదర్శనమని గొప్పలు చెప్పుకోవడమే తప్ప ఒక్క అంశాన్ని కూడా ముందుకు తీసుకు వెళ్లలేదని, దోచుకోవడానికి ఏ విధంగా చేద్దాం ఎలా దోచుకుందాం సంక్షేమ ముసుగులో సంక్షోభాన్ని సృష్టిస్తున్నారని ఇప్పటికే విశాఖపట్నంలో 40 వేల కోట్లు దోపిడీ చేశారని దసపుల్ల, ఋషికొండ,పంచ గ్రామాలు, ఎన్సీసీ భూములు, చర్చ్ భూములు, బ్రే పార్క్ ప్రేమ సమాజం లాంటి భూమిని సైతం వదలకుండా అన్యాక్రాంతం చేసిన విషయం ఇప్పటికే విశాఖ నగర ప్రజలు గమనించారని, ముఖ్యమంత్రి కాపురం ద్వారా విశాఖకు ఒరిగేదేమీ లేదని, అభివృద్ధి లేని పాలనను జగన్ రెడ్డి ద్వారానే చూస్తున్నామని, ఎన్నికలకు ముందు మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి అన్నింటికి తిలోదకాలు ఇచ్చారని ఉత్తరాంధ్రలో శాంతిభద్రతలు విఫలమయ్యాయని ఆస్తి,ప్రాణ,మాన, రక్షణ,లేదని పౌరహక్కులను కాలరాస్తున్నారని,ప్రభుత్వానికి 34 వేల ఎకరాల భూములు ఇచ్చిన రైతులపై ధమనకాండ చేస్తూ వారి జీవితాలను నాశనం చేయడానికి కంకణం కట్టుకున్న ఈ ప్రభుత్వం ఉత్తరాంధ్ర ప్రజలను దోచుకోవడానికి సిద్ధమవుతున్నారని, అప్పుడు ఇప్పుడు ఎప్పుడు అమరావతి మన రాజధాని నాగ జగదీష్ వక్కాణించారు. సమావేశంలో ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ బాబర్ తెలుగు దేశం నాయకులు సందిన చినబాబు తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి మంచి చేయడమే పౌర సేవ





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ అధికారులు నిస్వార్థంగా నిబద్ధతతో మంచి ఆలోచనలతో విధులు నిర్వహిస్తున్నందునే అభివృద్ధి సాధ్యపడుతున్నదని జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి తెలిపారు. శుక్రవారం సివిల్ సర్వెంట్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సివిల్ సర్వెంట్స్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు సమాజానికి తోడ్పడే విధంగా అమలు చేయడంలో సివిల్ సర్వెంట్స్ ప్రతిభ ప్రతిఫలిస్తుందన్నారు. దేశ నిర్మాణం జాతి పురోగతికి బాటలు వేసేలా సమిష్టి కృషితో పనిచేసినప్పుడు ఆత్మ సంతృప్తి కలుగుతుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, కరోనా సమయంలో సివిల్ సర్వెంట్స్ ప్రతిభ, సేవా భావం అందరికీ తెలిసిందన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి మాట్లాడుతూ మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభ భాయ్ పటేల్ సివిల్ సర్వెంట్స్ గూర్చి మాట్లాడుతూ వారు "దేశానికి స్టీల్ ఫ్రేమ్" అని అభివర్ణించారని చెప్పారు. తరువాత అదే తేదీని సివిల్ సర్వెంట్స్ దే గా జరుపు కుంటున్నట్లు చెప్పారు. జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన చట్టాలను సక్రమంగా అమలయ్యేలా సివిల్ సర్వెంట్స్ పర్యవేక్షిస్తారు అన్నారు. జిల్లా అధికారుల సంఘం అధ్యక్షులు ప్రణాళిక అధికారి రామారావు, డ్వామా పిడి ఇ.సందీప్ దేశంలో సివిల్ సర్వెంట్స్ ప్రస్థానం, విజయాలను గూర్చి తెలియజేశారు. అనంతరం జిల్లా అధికారులతో జెసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులందరూ పాల్గొన్నారు.

# మాజీ మంత్రి దాడిచర్లతో నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ అనకాపల్లి పరిధిలోని 80వ వార్డులో గత కొద్ది సంవత్సరాలుగా ఎన్టీఆర్ కాలనీ ,ప్రకాష్ రావు పేట ప్రజలు లో వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను మాజీ మంత్రి దాడి వీరభద్రరావు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన విద్యుత్ అధికారులకు ప్రజల సమస్య తక్షణం పరిష్కరించాలని చెప్పడంతో అధికారులు 100 కెవి నూతన ట్రాన్స్ ఫారం ఏర్పాటు చేశారు. 80 వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ చేతుల మీదుగా ఈ ట్రాన్స్ఫారం ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డ్ ప్రజలు దాడి వీరభద్రరావుకు వైసీపీ నేత దాడి రత్నాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ఈపీడీసీఎల్ ఏఈ రాజేంద్ర ప్రసాద్ , సిబ్బంది, నాయకులు కర్రి అప్పాజీ, విల్లూరు శేఖర్, కొణతాల రాము, మల్ల ప్రకాష్, బుద్ధ లక్ష పది వేలు, డి. సోములు, కొణతాల సాయి మరియు ఆ ప్రాంత మహిళలు వాలంటరీస్ పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కును పూర్తి ఉత్పత్తి సామర్థ్యంతో నడిపించాలి

**గాజువాక, (విశాఖ సమాచారమ్):** కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు ను పూర్తి ఉత్పత్తి సామర్థ్యంతో నడిపించాలి అంతేగాని ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమిస్తున్నదన్న ఉక్రోషంతో ప్లాంట్ లో ఉత్పత్తి తీయకుండా సహజమరణం దిశగా నెట్టాలని మరియు ఈవోఐ లో పేరు తో దొడ్డి దారి ప్రైవేటీకరణ లకు ప్రయత్నిస్తే సహించేది లేదని పోరాట కమిటీ నాయకులు కామ్రేడ్ డి.ఆదినారాయణ, జె.రామక్రిష్ణ, చిత్రాడ సన్యాసిరావు లు అన్నారు.

799వ రోజు రిలే దీక్షల లో పాల్గొన్న బ్లాస్ట్ ఫర్నేస్ విభాగం కార్మికుల ఉద్దేశించ పోరాట కమిటీ ఛైర్మన్ కామ్రేడ్ డి.ఆదినారాయణ పోరాట కమిటీ సభ్యులు ఉక్కు గుర్తింపు యూనియన్ నాయకులు జె.రామక్రిష్ణ లు పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2021-22 సంవత్సరం 950 కోట్ల నికర లాభలతో 28 వేల కోట్ల పైచిలుకు టర్నోవర్ చేసిన పరిశ్రమను గత 2022-23 వ సంవత్సరం మూడు బ్లాస్ట్ ఫర్నేస్ లలో ఒక దానిని మూసివేసి ఉత్పత్తి తగ్గించి ప్లాంట్ ను నష్టాల దిశగా నెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు.

కేంద్రప్రభుత్వం మరియు యాజమాన్యం సకాలంలో ఉక్కు ఉత్పత్తుల తయారీకి కావలసిన కోకింగ్ కోల్ మరియు బాయిలర్ కోల్ వంటి ముడిసరుకులను కొనుగోలు చేయకుండా తాత్సారం చేసి నెలలు తరబడి ఒక బ్లాస్ట్ ఫర్నేస్ లో ఉత్పత్తి నిలిపివేయడం వలన నష్టాలు వచ్చే దిశగా కంపెనీని నడిపారని, ఇటువంటి చర్యలు కడు శోచనీయమని, ప్లాంట్ ను నష్టాల వైపు నెట్టి ఆపై దీనిని ప్రైవేటు వారికి కారుచౌకగా ముట్ట చెప్పాలని కేంద్ర ప్రభుత్వ చేస్తున్న కుట్రలో స్థానిక యాజమాన్యం కూడా పాలుపంచు కుంటున్నదని ఈ విధంగా ప్రైవేటీకరణ కు మార్గం సుగమం చేసే ఈచర్యలను కార్మిక వర్గం గాని ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం గాని సహించరని ఈ సందర్భంగా హెచ్చరించారు.

లక్షల మందికి అన్నం పెట్టే ఈ పరిశ్రమను మూసి వేసే దిశగా ప్రణాళికలు రచించడం హర్షణీయం కాదన్నారు.

ఎన్నో బాలారిష్టాలను అధిగమించి 7.3 మిలియన్ టన్నుల సామర్థ్యానికి ఎదిగిన క్రమంలో పోరాటాల పురిటి గడ్డ అయిన ఈ ప్రాంత ప్రజల సెంటిమెంట్స్ ఈ ప్లాంట్ పై బలంగా ఉన్నాయని ఆర్థిక వనరులు సమకూర్చడం మానేసి ఆర్థిక ఇబ్బందుల సాకు తో అమ్మాలని చూడటం లాంటి ఎన్ని ఎత్తుగడలు కేంద్రం వేసినా ఉద్యమాల ముందు తలవంచక తప్పదని అన్నారు. ఈ దీక్షా కార్యక్రమంలో సిహెచ్. సాయిరామ్, సయనబాబు, మంత్రి రవికిరణ్, నల్ల రవి, రొంగలి వెంకట్రావు, విజయ్ కుమార్, మహేశ్, డి.శ్రీనివాస్, ఎస్వీ యస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఫార్మశీ కళాశాల ఆద్వర్యంలో ఈ నెల 29వ తేదీన నిర్వహించనున్న 'రీసెంట్ ట్రెండ్స్ ఇన్ రేషనల్ డ్రగ్ డిస్కవరీ' జాతీయ సదస్సు పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శుక్రవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్ పదవీ విరమణ పురస్కరించుకుని ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్, ఆచార్య జి.గిరిజా శంకర్, వి.గిరిజా శాస్త్రి, కె.ఈశ్వర్ కుమార్, ఎం.మురళీకృష్ణ కుమార్, ఎ.కృష్ణ మంజరి పవార్ తదితరులు పాల్గొన్నారు.

# మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఉంది



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక కళ్యాణి నర్సింగ్ హోమ్ ఆవరణలో 13 సంవత్సరాలుగా పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు పాలిటెక్నిక్, పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకంగా ఉందనీ పౌర్ణమి సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ నారాయణరావు అన్నారు. గురువారం పాలిటెక్నిక్ శిక్షణ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన అధ్యక్ష ఉపన్యాసం చేశారు . గతంలో శిక్షణ పొంది ఉన్నత స్థితిలో చేరిన విద్యార్థులు ఆనందం నాకు ఎంతగానో స్ఫూర్తినిచ్చిందని దీనిలో భాగంగా మరిన్ని సేవా కార్యక్రమాలు అందించేందుకు మా సంస్థ తరపున సిద్ధంగా ఉన్నామని, నిష్ణాతులైన అధ్యాపక బృందం చే మే 9 వరకు పోటీ పరీక్ష ముందు రోజు వరకు శిక్షణా తరగతులు జరుగుతాయని విద్యార్థులకు వీక్లీ టెస్ట్ తో పాటు యధావిధిగా మరో పరీక్ష కూడా వారికి నిర్వహిస్తామని తద్వారా విద్యార్థి ఉన్నత ర్యాంకులను సాధించి ఉత్తమమైన కాలేజీల సీట్లు పొందుతారు అని అన్నారు. ప్రతి సంవత్సరం సుమారు 300 మంది పైగా విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుంటున్నారని మా సంస్థ తరపున 18 లక్షల రూపాయలు విలువచేసే ఈ కోచింగ్ నిర్వహణ కేవలం ఉచితంగానే నిర్వహిస్తున్నామన్నారు. రైటర్స్ అకాడమీ చైర్మన్, లీడర్ దినపత్రిక సంపాదకులు విల్లూరి వెంకటరమణమూర్తి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత స్థితికి చేరేందుకు ఈ వయసు చాలా కీలకమైనదని చెడు మార్గాల వైపు వెళ్లకుండా శ్రద్ధతో విద్య పైన దృష్టి పెట్టి ఉత్తమ ర్యాంకుల సంపాదించి చక్కటి మార్గానికి బాట వేసుకోవాలన్నారు. మహిళలకు ఇప్పుడు త్వరగా సెటిల్ అయ్యే అవకాశాలు ఉన్నాయని వారు అందిపుచ్చుకునేలా ఉండాలన్నారు. నాడు మొదటి మహిళ సావిత్రిబాపూలే మహిళలు అన్నిటిలోనూ ముందుండాలనే ఉద్దేశంతో ఎంతో స్ఫూర్తిని ఇచ్చి మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా సేవలు అందించారు వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి విద్యార్థి చదువుపై ప్రత్యేక దృష్టి సాధించి మీ తల్లిదండ్రులకు, సమాజానికి ఎంతో దోహదపడాలన్నారు. అనకాపల్లి పరిసర ప్రాంతాల విద్యార్థులు బాగా వెనకబడిన ప్రాంతాల నుంచి వచ్చిన కుటుంబ నేపథ్యమే కనుక విద్యార్థుల శిక్షణా తరగతులు వినియోగించుకొని ఉత్తమమైన మార్గాన్ని ఎన్నుకొని మంచి ఉపాధి అవకాశాలను దక్కించుకోవాలన్నారు. పేద విద్యార్థులకు కావలసిన మెటీరియల్సు ఉచితంగా అందజేస్తామని అన్నారు. అనంతరం డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ మల్ల మహేష్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు విద్య తో పాటు దేహదారుఢ్యాన్ని ఆరోగ్యాన్ని పొందేందుకు పరిసర గ్రౌండ్ లను ఉపయోగించి శారీరక దృఢత్వాన్ని పెంపొందించు కోవాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులకు సంస్థ తరపున జ్ఞాపకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష కార్యదర్శులు, బుద్ధ సోమేశ్వరరావు, బొడ్డేడ కాశి, మొల్లు నాగేశ్వరావు, పి. ఆది కోటేశ్వరావు, ఏ ఎస్ నాయుడు, కర్రీ త్రినాథ్, ఆడారి శివాజీ, బి. రమణాజీ, పెతకం శెట్టి రాము, ఆళ్ల మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నే మా భవిష్యత్తు -మా నమ్మకం నువ్వే జగనన్న



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** నక్కపల్లి మండలం గునుపూడి గ్రామంలో వైయస్సార్సీపి పార్టీ కన్వీనర్ అయినంపూడి శ్రీను ఆధ్వర్యంలో "జగనన్నే మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగనన్న" కార్యక్రమం చేయడం ప్రభుత్వ అందిస్తున్న పథకాలు ఇంటింటికి వెళ్లి అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకోవడం మరియు పథకాల గురించి వివరించడం ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని వారన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ గృహసారథులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా జాతీయ పౌర సేవల దినోత్సవం



**విజయనగరం:** అన్ని శాఖల ఉద్యోగులు సమిష్టిగా పని చేస్తూ , ప్రతి ఒక్కరి పాత్రను రాజ్యాంగ బద్ధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పిలుపునిచ్చారు.

ప్రజలకు సేవకులం అనే భావన ప్రభుత్వ సర్వీస్ లో ఉన్న ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని అన్నారు.

శుక్రవారం ఉదయం కలెక్టరేట్ లో 16 వ జాతీయ పౌర సేవలు దినోత్సవానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్, జె.సి హజరైనారు.

ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల సమిష్టి కృషి చెయ్యడం ద్వారా వత్తిడిని అధిగమించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. గుర్తింపు కోసం పని చేయకూడదని, మంచి పని చేస్తే గుర్తింపు దానంతటదే వస్తుందని అన్నారు. ప్రజలకు సేవలు అందించగలం అనే నమ్మకాన్ని సాకారం చెయ్యడం కోసం ఎన్నో వత్తిడిలు, ప్రలోభాలను అధిగ మించాల్సి ఉంటుందని అన్నారు. వత్తిడిని అధిగమించి ప్రజలకు పౌర సేవలు అందించడం లో సమన్వయం ద్వారా మాత్రమే సాధ్యం అవుతుందని అన్నారు. మనందరం సమిష్టిగా పనితీరు చూపడం ద్వారా జిల్లా కు మంచిపేరు వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికీ పౌర సేవల దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు.

జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ భారత దేశ పరిపాలన వ్యవస్థలో ప్రభుత్వ ఉద్యోగులు వెన్నెముక వంటివారని సర్దార్ వల్లభాయ్ పటేల్ పేర్కొనడం జరిగిందన్నారు.

దేశాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు ప్రధాన కారణం అన్నారు. మారుతున్న , సమకాలిక పరిస్థితులు అనుగుణంగా భాద్యతలు చేపట్టాలని కోరారు. కోవిడ్ లో ఎంతో మంది అధికారులు తమ విధి నిర్వహణ లో ప్రాణాలను సైతం కోల్పోయారని, వారందరికీ ఈ సందర్బంగా శిరస్సు వంచి నివాళులు అర్పిస్తున్నానని అన్నారు. ఉద్యోగులు విలువలతో క్రమశిక్షణ గా పనిచేస్తే ప్రజల విశ్వాసాన్ని పొందగలరని తెలిపారు.

డి.ఆర్.ఓ గణపతి రావు మాట్లాడుతూ మన స్వాతంత్ర్య భారత దేశాన్ని పాలించుకునే హక్కు సాధించడం కోసం ఎన్నో త్యాగాలను చెయ్యడం ద్వారా, పోరాటాలు చేయడం ద్వారా మాత్రమే సాధ్యం అయిందని పేర్కొన్నారు. ఈరోజు మనం సాధించుకున్న స్వేచ్ఛా స్వాతంత్రాలు మన పూర్వీకులు చేసిన త్యాగాల ఫలితమే అన్నారు. వారుచేసిన త్యాగాలు స్మరించుకుంటూ విధులు, భాద్యతలు పట్ల పునరంకితం అవుదామని అన్నారు.

ఈ కార్యక్రమంలో తొలుత జ్యోతి ప్రకాశనం గావించి సర్దార్ వల్లబాయ్ పటేల్ చిత్ర పటానికి పూల మాలాలంకృతమ్ చేశారు. కార్యక్రమ అనంతరం ఉత్తమ సేవలు అందించిన పలువురు

సచివాలయ సిబ్బందిని సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎస్.ఈ ఉమా శంకర్, మెప్మా పి.డి సుధాకర్, డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ, డ్వామా పిడి ఉమా పరమేశ్వరి తదితరులు ప్రసంగించారు. పలు జిల్లా శాఖా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వడగాల్పులను దృష్టిలో ఉంచుకుని సిబ్బంది ఓఆర్ఎస్ పేకెట్లు సిద్ధంగా ఉంచాలి



**పార్వతీపురం గ్రామీణం, (విశాఖ సమాచారమ్):** గ్రామీణ ప్రాంతాల్లో ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా వైద్య సేవలు పొందుతున్న వారి ఆరోగ్య వివరాలు వైద్య సిబ్బంది పక్కగా నమోదు చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డి ఐ ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు ఆయన నడిమిగదబవలస లో కుటుంబ డాక్టర్ ప్రోగ్రాం ను సందర్శించి ఒ పి వివరాలు,పరీక్షలు, ఆరోగ్య తనిఖీలను మరియు రికార్డులను పరిశీలించారు. శిబిరంలో ఏర్పాటు చేసిన మందులు,పరీక్షల కిట్లును పరిశీలించారు. వివిధ అనారోగ్య సమస్యల తో ఉన్న వారి జాబితా ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో వారందరూ వైద్య సేవలు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని వైద్య సిబ్బందికి సూచనలు చేశారు.అదేవిధంగా వారి ఆరోగ్య వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.అనంతరం ఆయన గ్రామంలో సందర్శించి డ్రై డే కార్యక్రమాలను వైద్య సిబ్బందిచే నిర్వహించారు. ఏ కాలంలో నైనా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఆరోగ్యానికి అవశ్యకం అని స్తానూలకు హితవు పలికారు. గృహ సందర్శనలో ఓ వృద్ధురాలు తో మాట్లాడి డి ఐ ఒ జగన్మోహనరావు ఆమె ఆరోగ్య స్థితి పరిశీలించి అవసరమైన మందులు అందజేశారు. అనంతరం 104 వాహనంలో ఆరోగ్య తనిఖీలకు ఉపయోగపడే పరికరాలను పరిశీలించి ఆయా అనారోగ్య సమస్యల వారికి ఆరోగ్య స్థితిని పరిశీలించేందుకు వినియోగించాలని సూచించారు. అదేవిధంగా స్కూల్, అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ చేశారు. వేసవి కాల రీత్యా గ్రామంలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కృష్ణంరాజు, డాక్టర్ సాహితి , సూపర్ వైజర్స్ జయలక్ష్మి, జయగౌడ్ , వైద్య సిబ్బంది, 104 సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిఠాపురం చరిత్ర మకుటాయమానం



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** స్థానిక ఆదిత్య స్కూల్ ప్రాంగణంలో ర్యాలి ప్రసాద్ రచించిన చారిత్రక గ్రంథం " పిఠాపురం చరిత్ర" ఆవిష్కరణ సభ ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి అధ్యక్షతన వైభవోపేతంగా జరిగింది.పుస్తకాన్ని ఆవిష్కరించిన శేషారెడ్డి మాట్లాడుతూ పిఠాపురం పౌరాణికంగానూ, చారిత్రకంగానూ విశిష్టమైనదని ఆ ఖ్యాతిని నేటి తరానికి అందజేసేలా రచయిత పుస్తక రచన చేసారని అన్నారు.ఈ పుస్తకాన్ని రచయిత తండ్రి ఆజాద్ హింద్ ఫౌజ్ సభ్యులు ర్యాలి వెంకట్రావుకు అంకితమిచ్చారు.ఈ సభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన పిఠాపుర సంస్థాన వారసులు రాజా రావు రామ రత్నారావు మాట్లాడుతూ కవిగా విశిష్టతను చాటుకున్న ర్యాలి ప్రసాద్ ఈ చారిత్రాత్మక పుస్తకాన్ని రచించి యావత్ పిఠాపురానికీ కానుకగా యిచ్చారని అన్నారు.కవి,వైద్యులు కాదులూరి వెంకట్రావు రెడ్డి మాట్లాడుతూ ఈ పుస్తకం పిఠాపురం పట్టణానికి నిఘంటువు వంటిదని, రాబోయే తరాల వారికి దిక్సూచి కాగలదని అభిప్రాయపడ్డారు. ఆదర్శ ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ బుర్రా అనుబాబు మాట్లాడుతూ ర్యాలి ప్రసాద్ రచించిన ఈ పుస్తకంలోని అనేక అంశాలు విద్యార్థులకు పాఠ్య పుస్తకాల్లో చేర్చదగిన ప్రాముఖ్యత కలిగినవని అన్నారు.సూర్యరాయ విద్యానంద గ్రంధాలయ కార్యదర్శి కొండేపూడి శంకరరావు సమీక్షిస్తూ ఈ పుస్తకం పరిశోధకులకు మార్గదర్శకంగా వుంటుందని, ప్రతీ పిఠాపుర వాసి తమ వద్ద దాచుకోవలసిన పుస్తకమని అన్నారు.కవి ఆర్ రత్నాజయ్ సమీక్షిస్తూ పిఠాపురం మొత్తాన్నీ రచయిత ఈ పుస్తకంలో యిమిడ్చారని అభిప్రాయపడ్డారు.మన ఊరు మన బాధ్యత కార్యదర్శి అల్లవరపు నగేష్ మాట్లాడుతూ ఈ తరానికి పిఠాపురం చరిత్ర గ్రంధం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. ఈ సభలో మధునాపంతుల సత్యనారాయణ మూర్తి, అల్లవరపు నగేష్,గట్టి శ్రీ కృష్ణ దేవరాయలు , బాదం ఉదయ సూర్యప్రకాష్ తదితరులు ప్రసంగించారు.అనంతరం రచయితను అతిథులు , పుర ప్రజలు ఘనంగా సత్కరించారు.కార్యక్రమానికి ఆదిత్య స్కూల్ ప్రిన్సిపాల్ విజయసారథి వందన సమర్పణ చేసారు.

# సంక్షేమ పథకాల ప్రదాత జగన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక 80 వార్డులో 21వ సచివాలయం పరిధిలో కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ ఆధ్వర్యంలో అనకాపల్లి వైసీపీ పార్లమెంటు పరిశీలకులు దాడి రత్నాకర్ పాల్గొని ప్రజలను గడపగడపకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సచివాలయ పరిధిలో అపరిష్కృతంగా ఉన్న వీధి నీటి కొళాయిలు, విద్యుత్ స్తంభాల మరమ్మత్తులను అధికారులతో దగ్గరుండి బాగు చేయించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు నేరుగా అందే విధంగా వాలంటరీ వ్యవస్థ ద్వారా ఎవరికి ఒక రూపాయి లంచం ఇవ్వకుండా పథకాలన్నీ అందరికీ అందే విధంగా ఒక వ్యవస్థను తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే చెందుతుంది అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలు నేరుగా అందుతుండడం వలన ప్రజలకు జగనన్న ప్రభుత్వం మీద నమ్మకం పెరిగిందని ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు. వార్డు పరిధిలో గడపగడపకు తిరుగుతూ ప్రజల యొక్క సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించగలుగుతున్నామని తద్వారా ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కిందన్నారు. ఇంకా అర్హులైన వారు ఎవరైనా ఉంటే ఇప్పుడు గనక పథకాలను అప్లై చేసుకుంటే వారికి కూడా 90 రోజుల్లో పథకాలు అందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బొడ్డేడ శంకర్రావు, కర్రి శ్రీమన్నారాయణ, బీసెట్టి కృష్ణప్పరావు, కర్రీ అప్పాజీ, కోరుపల్లి ఆరుద్ర, విల్లూరి శేఖర్, కోటిపల్లి శ్రీను మద్దాల భీమేష్, కాండ్రేగుల చందు,రేపాక ఇంద్ర కుమార్ పిల్ల రాజేష్, మల్ల ప్రకాష్ ,మద్దాల పైడ్రాజు, కోయిలాడ నాగు, శివ కృష్ణ ,శ్యామ్, చక్రవర్తి, నాయకులు, కార్యకర్తలు, కన్వీనర్లు, గృహసారథులు మరియు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.


# ఆయిల్ ఫ్యాక్టరీలో మరణించిన కార్మిక కుటుంబాలకు 50లక్షల ఆర్థిక సహాయం అందించిన మంత్రి సీదిరి అప్పలరాజు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** పెద్దాపురం మండలం, జి.రాగంపేటలోని అంబటి సుబ్బన్న ఆయిల్ ఫ్యాక్టరీలో గత ఫిబ్రవరి నెల 9వ తేదీన జరిగిన ప్రమాదంలో మరణించిన 7గురు కార్మికుల కుటుంబాలకు ఒక్కక్కరికీ 50 లక్షలు ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర పశుసంవర్థక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి డా.సీదిరి అప్పలరాజు పంపిణీ చేశారు.

శుక్రవారం ఉదయం కలెక్టరేట్ కోర్టు హాలులో నిర్వహించిన కార్యక్రమంలో ఈ మేరకు మృతుల కుటుంబాలు రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఎక్స్ గ్రేషియా మొత్తం 25 లక్షల రూపాయలు, ఆయిల్ ఫ్యాక్టరీ వర్క్ మన్ కాంపేషన్ చట్టం క్రింద చెల్లించిన 25 లక్షల రూపాయలు వెరసి మొత్తం 50 లక్షల రూపాయలకు చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ ప్రమాదంలో అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలానికి చెందిన ఎస్.టి వర్గానికి చెందిన 5గురు వ్యక్తులు, పెద్దాపురం మండలం పులిమేరుకు చెందిన ఇరువురు బిసి వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మరణించారు. మృతులు వెచ్చంగి కృష్ణ, వెచ్చంగి నరసింహ, వెచ్చంగి సాగర్, కురవడు బొంజుబాబు, కుర్రా రామారావు (ఎఎస్ఆర్ జిల్లా), కట్టమూరి జగదీష్, యల్లమిల్లి దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులకు మంత్రి ఈ సహాయాలను అందజేసారు. ప్రమాదవశాత్తు కుటుంబాన్ని పోషించే వ్యక్తి మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, ఆ లోటును కొంతవరకైనా తీర్చి, ఆయా కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. అప్తులను కొల్పోయిన కుటుంబాలకు అర్హత మేరకు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. జి.రాగంపేట సంఘటన మృతుల్లో 5గురు ఎస్.టి.ల కుటుంబాలకు సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా లక్ష రూపాయల సహాయాన్ని ఎఎస్ఆర్ జిల్లా కలెక్టర్ ఇప్పటికే జారీ చేసారని, అలాగే ఒక్కొక్క కుటుంబానికి ఎకరం భూమి పంపిణీకి ప్రతిపాదించడం జరిగిందన్నారు. అలాగే మృతులలో వైఎస్ఆర్ భీమా పథకం క్రింద అర్హులైన 4గురికి కుటుంబాలకు ఒక్కక్కరికీ 5 లక్షల పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, కాకినాడ ఎంపి వంగా గీతావిశ్వనాథ్, జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా, హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు, అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుని, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ రూరల్ ఎమెల్యే కురసాల కన్నబాబు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్, డిఆర్ఓ కె.శ్రీధరరెడ్డి, పెద్దాపురం ఆర్డిఓ జె.సీతారామారావు, ఫాక్టరీస్ డిప్యూటీ ఛీఫ్ ఇన్స్ పెక్టర్ వి.రాధాకృష్ణ, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ లాబర్ ఆఫీసర్ జి. లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పు ఎక్కువగా తింటే..



ఉప్పు లేకపోతే.. ఎంత ఇష్టమైన డిష్ అయినా గొంతు దిగదు. కూరలో కొంచెం ఉప్పు తగ్గినా.. రుచిగా ఉండదు. అదే ఉప్పు కొంచెం ఎక్కువైనా.. వంటకం కషాయంలా మారుతుంది. ఆరోగ్యం విషయంలోనూ అంతే. ఉప్పు వాడకం ఎక్కువైతే.. ఆరోగ్యంపైనా తీవ్ర ప్రభావాలు ఉంటాయి. ఉప్పు మన శరీరానికి అవసరమే.. శరీరానికి అవసరమైన సోడియం మనకు ఉప్పు నుంచి లభిస్తుంది. సోడియం మన శరీరంలో ద్రవ పదార్థాలన్నీ సమతూకంలో ఉండేలా చూస్తుంది. కండరాలూ నాడులూ సరిగ్గా పనిచేసేందుకు సహాయపడుతుంది. ఉప్పులో సోడియం 40 శాతమూ క్లోరైడ్ 60 శాతమూ ఉంటాయి. శరీరానికి రోజుకు రెండు గ్రాముల సోడియం చాలు. అది అందాలంటే ఐదు గ్రాముల ఉప్పు సరిపోతుందని చెబుతోంది ప్రపంచ ఆరోగ్య సంస్థ. ఈ మోతాదు మించితే.. ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవలసి ఉంటుందని అంటున్నారు.

**నిద్రలేమికి దారితీస్తుంది..**

ఉప్పు ఎక్కువగా తీసుకుంటే.. నిద్రలేమికి దారి తీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రాత్రిపూట సరిగ్గా నిద్రపట్టకపోవడానికీ.. ఉప్పు ఎక్కువగా తినడానికి సంబంధం ఉందని అంటున్నారు. ఉప్పు ఎక్కువగా తీసుకుంటే బీపీ పెరుగుతుంది, ఒంట్లోంచి నీరు సరిగా బయటకు వెళ్లకపోవటం వల్ల నిద్ర సరిగ్గా పట్టదు. మితిమీరి ఉప్పు తీసుకుంటే.. రాత్రి చాలాసార్లు మెలకువ రావడం, నిద్రలో చంచలమైన అనుభూతి వంటివి ఎదురవుతాయి.

**బీపీ పెరుగుతుంది..**

ఉప్పు ఎక్కువగా తింటే.. హైపర్‌టెన్షన్ పెరుగుతుంది. ఆహారంలో ఉప్పు ఎక్కువైనప్పుడు రక్తంలో సోడియం స్థాయులను నియంత్రణలో ఉంచడానికి నీటి శాతం పెరుగుతుంది. ఫలితంగా రక్తనాళాల గోడలపై ఒత్తిడి పెరిగి బీపీ ఎక్కువ అవుతుంది. దాంతో గుండెపోటు, స్ట్రోక్ రావడమే కిడ్నీ సమస్యలు ఎదురవుతాయని వైద్యులు చెబుతున్నారు.

**మానసిక ఒత్తిడి పెరుగుతుంది..**

ఉ ప్పు ఎక్కువగా తింటే.. మానసిక ఆరోగ్యానికి హాని కలుగుతుందని చెబుతున్నారు. ఉప్పు ఎక్కువగా ఉన్న ఆహారం తింటే ఒత్తిడికి కారణమయ్యే హార్మోన్ మోతాదు 75% మేరకు పెరుగుతున్నట్టు యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బరో పరిశోధకులు గుర్తించారు. ఆందోళన, కోపం వంటి ప్రవర్తన మార్పులకూ ఉప్పు కారణం అవుతుందని అంటున్నారు.

**జ్ఞాపకశక్తి తగ్గుతుంది..**

ఉప్పు తెలివి తేటలను, జ్ఞాపకశక్తిని కూడా దెబ్బతీయగలదు. ఉప్పు ఎక్కువగా తింటే మెదడులో రక్త ప్రసరణ, నాడీకణాల పనితీరుపై ప్రభావం చూపుతున్నట్టు జార్జియా స్టేట్ యూనివర్సిటీ పరిశోధకులు నిర్వహించిన అధ్యయనంలో తేలింది. ఉప్పు ఎక్కువగా తినటం వల్ల వాసోప్రెసిన్‌ను విడుదల చేసే నాడీకణాలు అతిగా ప్రేరేపితమవుతాయి. దీంతో మెదడుకు రక్త ప్రసరణ తగ్గి, కణజాలం దెబ్బతింటుంది.

**మైగ్రేన్‌లను ప్రేరేపిస్తుంది..**

ఉప్పు ఎక్కువ తింటే. తలనొప్పి కూడా వస్తుంది, అది మైగ్రేన్‌గా మారుతుంది. డీహైడ్రేషన్ కారణంగా ఈ తలనొప్పులు వస్తాయి. మైగ్రెన్ ట్రిగ్గర్ అవ్వకుండా ఉండాలంటే.. మీరు ఉప్పును తగ్గించాలి, నీరు ఎక్కువగా తీసుకుంటూ ఉండాలి.

**ఆస్టియోపోరోసిస్ ముప్పు..**

దీర్ఘకాలం పాటు మీ ఆహారంలో ఉప్పు ఎక్కువగా తీసుకుంటే.. శరీర కణజాలం, కణాలలో ద్రవ సేకరణకు దారి తీస్తుంది. ఇది శరీరాన్ని కాల్షియం విసర్జించేలా చేస్తుంది, దీని వల్ల ఎముకల క్షీణత, ఆస్టియోపోరొసిస్‌కు దారి తీస్తుంది.

**ఈ సమస్యలు ఎదురవుతాయి..**

గుండె జబ్బులు, పక్షవాతం, జీర్ణాశయ క్యాన్సర్లు, కిడ్నీల్లో రాళ్లు, ఊబకాయం, ఆస్తమా తీవ్రం అవ్వటం, కండరాలు పట్టెయ్యటం.

# వేసవికాలంలో చెరకు రసం తెగ తాగేస్తున్నారా,



బయట ఎండలు మండిపోతున్నాయి. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. ఇంట్లో నుండి కాలు బయట పెట్టాలంటే జనాలు జంకుతున్నారు. ఈ వేడిని తట్టుకునేందుకు చాలా మంది రకరకాల పండ్ల రసాలు, సోడాలు, కూల్‌డ్రింక్‌లు తాగుతుంటారు.

వేసవికాలంలో చెరకు రసం స్టాల్స్ చాలా కనిపిస్తుంటాయి. ఎండాకాలంలో చల్లగా ఉండే చెరకు రసాన్ని తాగడం చాలా మందికి అలవాటు. దీని వల్ల పలు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ ఎక్కువగా తాగడం వల్ల పలు ఆరోగ్య సమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

బాక్టీరియల్ కంటామినేషన్: చెరకు రసంతో ప్రధాన ఆరోగ్య ప్రమాదం బాక్టీరియా కంటామినేషన్. చాలా చోట్ల చెరకు రసం అపరిశుభ్రమైన పరిస్థితుల్లో తయారు చేస్తారు. దీని వల్ల సాల్మోనెల్లా, ఎస్చెరిచియా కోలి, విబ్రియో కలరా వంటి హానికరమైన బాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఈ బాక్టీరియా ఫుడ్ పాయిజనింగ్, ఇతర తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది.

అధిక చక్కెర: చెరకు రసంలో సహజంగా చక్కెర ఎక్కువగా ఉంటుంది. ఇది మధుమేహం లేదా ఇతర పరిస్థితులతో బాధపడేవారికి వారికి ఆరోగ్యంగా మంచిది కాదు. చెరకు రసాన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. ఇది హైపర్గైసీమియాకు కారణమవుతుంది. అదనంగా, అధిక చక్కెర వినియోగం వల్ల బరువు పెరగడం సహా ఇతర ఆరోగ్య సమస్యలకు దోహదం చేస్తుంది.

డీహైడ్రేషన్: చెరకు రసం హైడ్రేటింగ్‌గా ఉండటంతో పాటు మూత్ర ఉత్పత్తిని ఎక్కువ చేస్తుంది. దీని వల్ల శరీరం నీటిని కోల్పోయి డీహైడ్రేషన్ కు గురవుతారు. వేడి వాతావరణం కారణంగా డీహైడ్రేషన్ కు గురయ్యే ప్రమాదం ఉన్న ఎండాకాలంలో ఇది మరింత తీవ్రంగా ఉంటుంది. డీహైడ్రేషన్ అలసట, మైకం, హీట్ స్ట్రోక్‌తో సహా అనేక రకాల ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది.

దంత క్షయం: చెరకు రసం ఆమ్లంగా ఉంటుంది. తరచూ చెరకు రసం తాగడం వల్ల దంతాలపై ఉండే ఎనామిల్ పొర దెబ్బతింటుంది. ఇది దంత క్షయం, ఇతర దంత సమస్యలకు దారితీస్తుంది. సరైన నోటి పరిశుభ్రత పద్ధతులు లేకుండా క్రమం తప్పకుండా చెరకు రసం తాగడం వల్ల దంతాలకు తీవ్రమైన హాని కలుగుతుంది.

ప్రమాదాలను తగ్గించడం: చెరకు రసంతో తలెత్తే ఆరోగ్య సమస్యలను తగ్గించడానికి, రసాన్ని పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేయడం చాలా ముఖ్యం. చెరకు రసాన్ని తీసుకునే సమయంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయో లేదో తనిఖీ చేసుకోవడం మంచిది.

మధుమేహులు, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడే వారు చెరకు రసాన్ని మితంగా తాగడం చాలా ముఖ్యం. అలాగే వేసవికాలంలో చెరకు రసాన్ని తీసుకోవాలనుకుంటే వీలైనంత ఎక్కువగా నీరు తాగడానికి సిద్ధపడాలి. దీని వల్ల డీహైడ్రేషన్ సమస్య తలెత్తకుండా ఉంటుంది. అలాగే చెరకు రసం తాగిన తర్వాత నోటిని, దంతాలను శుభ్రం చేసుకోవడం వల్ల దంత క్షయం రాకుండా కాపాడుకోవచ్చు.

వేసవికాలంలో ఎండలు మండిపోతున్నప్పుడు చల్లని తియ్యని చెరకు రసం తాగాలని నాలుక లాగేస్తుంటుంది. చెరకు రసం తాగితే రిఫ్రెష్ ఫీలింగ్ వస్తుంది. అయితే దీని వల్ల తలెత్తే సమస్యలను దృష్టిలో ఉంచుకోవడం ద్వారా ఆరోగ్య సమస్యల నుండి దూరంగా ఉండొచ్చు.

# జుట్టు అందానికి.. ఆరోగ్యానికి ఆమ్లా ఆయిల్



ఆమ్లా(ఉసిరికాయ) అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే అద్భుతమైన ఆహారం. ఇది ఆరోగ్యానికి మాత్రమే కాకుండా చర్మం మరియు జుట్టు సంరక్షణలో కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. జుట్టు సంరక్షణలో ఉసిరికాయను ప్రముఖంగా ఉపయోగించవచ్చు. ఇది చుండ్రు, జుట్టు రాలడం మొదలైన అనేక జుట్టు సమస్యలను నివారిస్తుంది.

ఇది తరచుగా ఆయుర్వేదంలో జుట్టు పెరుగుదలకు ఉపయోగిస్తారు. ఇది ప్రధానంగా యాంటీఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది. దీంతో జుట్టు శుభ్రత పెరుగుతుంది. గూస్బెర్రీ హెయిర్ టానిక్‌గా పనిచేస్తుంది, దీని ఫలితంగా ఇది జుట్టును బలపరుస్తుంది మరియు జుట్టు పిగ్మెంట్‌ను పునరుజ్జీవింపజేస్తుంది, తద్వారా బూడిద జుట్టు సమస్యను నివారిస్తుంది.

ఉసిరికాయలో ఉండే విటమిన్ సి శిరోజాలకు పోషణనిస్తుంది మరియు జుట్టు సంబంధిత సమస్యలను నయం చేస్తుంది. ఈ ప్రయోజనాలన్నీ కాయలో ఉన్నాయి కాబట్టి అనేక జుట్టు సమస్యలను వదిలించుకోవడానికి దీన్ని ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం. దీనికి ముందు, ఆమ్లా యొక్క ప్రయోజనాల గురించి తెలుసుకోండి.

**జుట్టు కోసం ఆమ్లా యొక్క ప్రయోజనాలు** : జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. జుట్టు పెరుగుదలలో సహాయపడుతుంది. జుట్టును చాలా బలంగా మరియు ఆరోగ్యంగా చేస్తుంది. చుండ్రును తొలగిస్తుంది. జుట్టును కండిషన్ చేస్తుంది. జుట్టుకు మెరుపును ఇస్తుంది. జుట్టు అకాల నెరసిపోవడాన్ని నివారిస్తుంది. జుట్టు డ్యామేజ్‌ను నివారిస్తుంది.

**జుట్టు కోసం ఆమ్లా ఎలా ఉపయోగించాలి?** జుట్టు రాలడాన్ని నివారించడానికి పెరుగులో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది మరియు ఇది స్కాల్ప్ నుండి దుమ్ము, ధూళిని తొలగిస్తుంది మరియు జుట్టు కుదుళ్లను తెరుస్తుంది మరియు జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. తేనెలో యాంటీ ఆక్సిడెంట్ మరియు యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. ఇది స్కాల్ప్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.

**అవసరమైన పదార్థాలు** : 2 చెంచాల జీడిపప్పు పొడి, 2 టేబుల్ స్పూన్లు పెరుగు, 1 చెంచా తేనె వేడి నీరు (అవసరమైతే).

**ఉపయోగించే పద్ధతి:** ఒక గిన్నెలో జీడిపప్పు పొడిని తీసుకోండి. అందులో వేడినీళ్లు వేసి పేస్ట్‌లా చేసుకోవాలి. దానికి తేనె, పెరుగు వేసి అన్నీ సరిగ్గా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకు మరియు జుట్టుకు అప్లై చేయండి. అరగంట సేపు అలాగే వదిలేయండి. దీని తర్వాత మీ జుట్టును గోరువెచ్చని నీటితో కడగాలి.

జుట్టు పెరుగుదలలో సహాయపడుతుంది మాంసకృత్తులు మరియు అవసరమైన ఖనిజాలు పుష్కలంగా ఉండటం వల్ల, గుడ్డు జుట్టు కుదుళ్లకు పోషణను అందిస్తుంది మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.

**అవసరమైన పదార్థాలు:** కప్పు ఉసిరికాయ పొడి. రెండు గుడ్లు

**ఉపయోగించే పద్ధతి** : ఒక గుడ్డు పగులగొట్టి ఒక గిన్నెలో వేయండి. దీన్ని బాగా కలపండి మరియు నురుగు వచ్చేలా చేయండి. దానికి ఉసిరికాయ పొడి వేసి రెండింటినీ సరిగ్గా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకు మరియు జుట్టుకు అప్లై చేయండి. దీని తర్వాత మీ జుట్టును చల్లటి నీటితో కడగాలి.

చుండ్రును తొలగించడానికి కొబ్బరి నూనె జుట్టు కుదుళ్లలోకి లోతుగా చొచ్చుకుపోయి జుట్టు డ్యామేజ్ మరియు చుండ్రును నివారిస్తుంది.

**అవసరమైన పదార్థాలు** : 1 టేబుల్ స్పూన్ ఉసిరికాయ రసం. కొబ్బరి నూనె 2 టేబుల్ స్పూన్లు.

**ఉపయోగించే పద్ధతి** : ఒక గిన్నెలో ఆమ్లా రసాన్ని వేయండి. కొబ్బరి నూనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకు పట్టించి కొన్ని నిమిషాల పాటు మసాజ్ చేయండి. గంటల తరబడి అలానే వదిలేయండి. దీని తర్వాత ఎప్పటిలాగే కడిగి షాంపూ వేయండి.

**జుట్టు అకాల బూడిదను నివారించడానికి** : ఆమ్లా పొడి రెండు టేబుల్ స్పూన్లు. 3 టేబుల్ స్పూన్లు కొబ్బరి నూనె. 1 టేబుల్ స్పూన్ మెంతి పొడి.

**ఉపయోగించే పద్ధతి** : ఆమ్లా పొడిని సిరామిక్‌లో వేయండి. దీనికి కొబ్బరి నూనె మరియు మెంతిపొడి వేసి తక్కువ మంట మీద వేడి చేయండి. ఇది పైన గోధుమ రంగులోకి వచ్చే వరకు వేడి చేయబడుతుంది. ఇప్పుడు మంట నుండి తీసివేసి, గది ఉష్ణోగ్రత వద్ద చల్లబరచండి. దీన్ని వడకట్టి మరో పాత్రలో వేయాలి. ఈ మిశ్రమాన్ని తలకు మరియు జుట్టుకు అప్లై చేయండి. రాత్రంతా వదిలేయండి. తేలికపాటి షాంపూ ఉపయోగించి ఉదయం మీ జుట్టును కడగాలి. దీని తర్వాత జుట్టును సరిగ్గా ఆరబెట్టండి.

దురద స్కాల్ప్ కోసం కొబ్బరి నూనెలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు శిరోజాలకు ఉపశమనం కలిగిస్తాయి.

**అవసరమైన పదార్థాలు** : కొబ్బరి నూనే

ఉపయోగించే పద్ధతి ్ర అరచేతిపై కొన్ని చుక్కల ఆమ్లా నూనె వేయండి. ్రకొన్ని నిమిషాల పాటు వృత్తాకార కదలికలో తలపై సున్నితంగా మసాజ్ చేయండి. దీన్ని 25-30 నిమిషాలు అలాగే ఉంచండి. దీని తర్వాత వాష్ చేసి తేలికపాటి షాంపూని ఉపయోగించి జుట్టును కడగాలి.

జిడ్డుగల జుట్టు కోసం నిమ్మకాయలో ఆస్ట్రింజెంట్ లక్షణాలు ఉన్నాయి మరియు ఇది తలలో సెబమ్ ఉత్పత్తిని నియంత్రిస్తుంది మరియు జిడ్డుగల జుట్టును నివారిస్తుంది.

**అవసరమైన పదార్థాలు** : 2 చెంచాల ఆమ్లా పొడి. 1 టేబుల్ స్పూన్ నిమ్మరసం నీరు (అవసరం మేరకు)

**పద్ధతి** : ఆమ్లా పొడిని ఒక గిన్నెలో వేయండి. నిమ్మరసం వేసి బాగా కలపాలి. మెత్తని పేస్ట్ చేయడానికి నీటిని జోడించండి. ఈ పేస్ట్‌ను తలకు పట్టించి సున్నితంగా మసాజ్ చేయండి. రాత్రి పడుకునే ముందు ఇలా చేయండి. రాత్రంతా వదిలేయండి. దీని తర్వాత ఉదయం షాంపూతో కడగాలి.

జుట్టును కండిషన్ చేయండానికి బాదం నూనెలో అధిక స్థాయిలో విటమిన్ ఇ మరియు ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఉన్నాయి, ఇవి తలకు పోషణనిస్తాయి. ఇది తలలో తేమను నిలుపుతుంది మరియు జుట్టును కండిషన్ చేస్తుంది.

**అవసరమైన పదార్థాలు** : 2 చెంచాల ఆమ్లా పొడి. ్ర1 టేబుల్ స్పూన్ బాదం నూనె

**పద్ధతి** : గిన్నెలో ఆమ్లా రసం పోయాలి. దానికి బాదం నూనె వేసి సరిగ్గా కలపాలి. పడుకునే ముందు మీ జుట్టుకు అప్లై చేసి, మీ జుట్టు చివర్ల వరకు అప్లై చేసి, ఆపై నిద్రపోండి. రాత్రంతా వదిలేయండి. ఉదయం తేలికపాటి షాంపూ ఉపయోగించి శుభ్రం చేసుకోండి.

# రాత్రిపూట నిద్రపోయే ముందు ఒక్క లవంగం తింటే ఆ సమస్యలే దరిచేరవు



వంటింట్లో ఉండే మసాలా దినులు.. మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అలాంటి వాటిల్లో లవంగం ఒకటి. లవంగం శరీరానికి అన్ని విధాలుగా మేలు చేస్తుంది. అయితే, లవంగాలను రాత్రిపూట తింటే చాలామంచిదని.. చాలా ప్రయోజనాలు లభిస్తాయని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. లవంగాలలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. మీరు రోజూ రాత్రిపూట లవంగాలను తీసుకుంటే, రక్తంలో చక్కెర స్థాయిని సమతుల్యం చేయడంలో సహాయపడుంది.

**రాత్రిపూట లవంగాలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు..**

వాపు తగ్గుతుంది: లవంగాలు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. దీని కారణంగా శరీరంలో వాపు లేదా నొప్పి ఉంటే లవంగాలను తినవచ్చు. పంటి నొప్పి లేదా శరీరంలోని ఏదైనా భాగంలో నొప్పి ఉన్నవారు రాత్రిపూట లవంగాలను తినవచ్చు.

**ఆకలి అనిపించదు:** కొందరికి రాత్రిపూట తినాలనే కోరిక కలుగుతుంది. అటువంటి పరిస్థితిలో మీరు లవంగాలతో ఈ కోరికను తొలగించవచ్చు. అందుకే లవంగాలను పాలలో కలుపుకుని తాగవచ్చు. లేదా లవంగాలను నేరుగా తినవచ్చు. దీంతో రాత్రిపూట ఆహా రంపై కోరిక ఉండదు.

**దగ్గు-జలుబు:** గోరు వెచ్చని నీటిలో లవంగం తేనె కలిపి తీసుకుంటే జలుబు, దగ్గు సమస్య నయమవుతుంది. అదే సమయంలో, లవంగం, తేనె మిశ్రమం యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఈ మిశ్రమం మీ శరీరానికి మేలు చేస్తుంది.

**రోగనిరోధక శక్తి పెరుగుతుంది:** రాత్రివేళ నిద్రపోయే ముందు గోరువెచ్చని నీటితో రెండు లవంగాలు తింటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

**లవంగాలను ఈ విధంగా తినండి..**

కూరగాయలు, రోటీ, సలాడ్‌లో లవంగాల పొడిని కలిపి తినవచ్చు. లవంగాల పొడిని పాలలో కలిపి తినవచ్చు. లవంగాలను గోరువెచ్చని నీటిని కలిపి తీసుకోవచ్చు. అయితే, లవంగాలు వేడి ప్రభావాన్ని కలిగి ఉంటాయి. కావున లవంగాలను మితంగా తినాలి. రోజూ రెండు కంటే ఎక్కువ తినకపోవడం మంచిది. ఇంకా ఏమైనా సమస్యలతో బాధపడుతుంటే.. వైద్యులను సంప్రదించి తీసుకోవాలి.

# ఈ ఆరోగ్య సమస్యలు ఉన్నవారు కాకరకాయను అస్సలు తినొద్దు



ఆకుపచ్చ కూరగాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే నిపుణులు ఎల్లప్పుడూ ఆహారంలో ఆకుపచ్చ కూరగాయలను చేర్చుకోవాలని సిఫార్సు చేస్తారు. ఇందులో కాకరకాయ ఒకటి. ఇది రుచికి చేదుగా ఉంటుంది. కానీ, ఆరోగ్యపరంగా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అయితే, ఈ చేదు కారణంగానే చాలా మంది కాకరకాయను ఇష్టపడరు. తినరు. అదే సమయంలో దాని విస్తృత ప్రయోజనాల కారణంగా కాకరకాయను తమ ఆహారంలో భాగంగా చేసుకునేవారు కూడా ఉన్నారు. అయితే చేదు కొన్నిసార్లు మీకు హానికరం కూడా కలిగించొచ్చని చెబుతున్నారు నిపుణులు. అవును కాకరకాయతో కొన్ని దుష్ప్రభావాలు కూడా ఉంటాయని చెబుతున్నారు.

రక్తంలో చక్కెర స్థాయి తక్కువగా ఉంటే కాకరకాయను తినవద్దు. డయాబెటిక్ అయితే కాకరకాయ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకంటే కాకరకాయ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో చాలా సహాయపడుతుంది. ఒకవేళ రక్తంలో చక్కెర స్థాయి తక్కువగా ఉంటే.. పొరపాటున కూడా కాకరకాయ తినొద్దు. దీని వల్ల రక్తంలో చక్కెర స్థాయి తగ్గే అవకాశం ఉంది. అలాగే, డయాబెటిస్‌లో దాని అధిక వినియోగం హిమోలిటిక్ అనీమియా ప్రమాదాన్ని పెంచుతుంది.


గర్భధారణ సమయంలో కాకరకాయ తినవద్దు. గర్భవతులకు కాకరకాయ హానీతలపెడుతుంది. కాకరకాయలోని మెమోర్చెరిన్ కంటెంట్ పుట్టబోయే బిడ్డ ఆరోగ్యానికి హానికరం. అటువంటి పరిస్థితిలో, గర్భధారణ సమయంలో కాకరకాయను వీలైనంత తక్కువగా తినడానికి ప్రయత్నించండి.

కాలేయానికి హానికరం. కాలేయం మన శరీరంలో ముఖ్యమైన భాగం. అందుకే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రతిరోజూ కాకరకాయ కూర తినడం, కాకరకాయ జ్యూస్ తాగడం చేస్తే.. కాలేయం ఆరోగ్యం దెబ్బతింటుంది. కాకరకాయలోని లెక్టిన్ కాలేయంలో ప్రోటీన్ల పరస్పర చర్యను నిరోధిస్తుంది. ఇది కాలేయ వ్యాధికి దారితీస్తుంది.

కాకరకాయను పదే పదే తీసుకోవడం వల్ల విరేచనాలు వస్తాయి. వాంతి సమస్యను పెంచుతుంది. అందుకే రోజూ కాకరకాయను తినొద్దు.

రోజూ కాకరకాయను తీసుకుంటే కడుపునొప్పి వస్తుంది. అంతే కాదు, కాకరకాయను ఎక్కువగా తీసుకోవడం వల్ల చాలా మందికి జ్వరం, తలనొప్పి వస్తుంది. మూత్రపిండాలు సైతం దెబ్బతింటాయి.

# పచ్చి మామిడి తింటే గుండెకి మంచిదా..



మామిడిపండ్ల సీజన్ వచ్చేసింది. అందరూ వీటిని హ్యాపీగా తింటూ ఎంజాయ్ చేస్తున్నారు. అయితే, కాయల్ని తినడం కూడా చాలా బెనిఫిట్స్ ఉంటాయ్. పచ్చిమామిడి కాయల్లో పోషకాలు, విటమిన్లు, ఖనిజాలు, డైటరీ ఫైబర్, కెరోటినాయిడ్స్ ఉంటాయి. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి మంచివి.

**జీర్ణక్రియ..** పచ్చి మామిడి, వివిధ జీర్ణ ఎంజైమ్స్ స్రవించడానికి ప్రేగులను ప్రేరేపిస్తుంది. దీనిని తినడం వల్ల అసిడిటీ, అజీర్ణం, మలబద్ధకం, మార్నింగ్ సిక్‌నెస్ వంటి జీర్ణ సమస్యల్ని దూరం చేస్తుంది. వీటిని తినడం వల్ల వడదెబ్బ నుంచి కాపాడుకోవచ్చు. దీనిని తీసుకోవడం వల్ల హైడ్రేషన్ కూడా అందుతుంది.

**ఏయే విటమిన్స్..** పచ్చి మామిడిలో విటమిన్ ఎ, సి, ఇలు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ కూడా ఇమ్యూనిటీని పెంచుతుంది. చిగుళ్ళ సమస్యల్ని దూరం చేస్తాయి. అంతేనా, వీటిని తీసుకోవడం వల్ల తెల్ల రక్తకణాలు పెరిగి వ్యాధులతో పోరాడే బలాన్నిస్తుంది.

**గుండెకి చాలా మంచిది..** పచ్చి మామిడి పండ్లలో మాంగిఫెరిన్ కంటెంట్, ట్రైగ్లిజరైడ్స్, కొలెస్ట్రాల్ స్థాయిలు, ఫ్యాటీ యాసిడ్ స్థాయిలను బ్యాలెన్స్ చేస్తుంది. దీంతో గుండె జబ్బుల ముప్పు తగ్గుతుంది. మామిడి పండ్లలో మెగ్నీషియం, పొటాషియం కూడా ఉన్నాయి. అందుకే వీటిని తినడం వల్ల గుండె ఆరోగ్యం బాగుంటుంది.

**చర్మం, జుట్టుకి మంచిది..** నిజానికి మామిడిలో కొల్లాజెన్ శాతం ఉంటుంది. ఇది చర్మ ఆరోగ్యానికి చాలా మంచిది. అంతే కాదు. దీనిని తీసుకోవడం వల్ల జుట్టు సమస్యలు దూరమై ఆరోగ్యంగా పెరుగుతుంది.

# ఘనంగా జాతీయ పౌర సేవల దినోత్సవ వేడుకలు: కలెక్టర్



శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): పరిపాలనా యంత్రాంగానికి ప్రధాన ఆయువు పట్టు సివిల్ సర్వెంట్ల అని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోని వివిధ పబ్లిక్ సర్వీస్ విభాగాలలో నిమగ్నమై ఉన్న అధికారుల పనిని గుర్తించేందుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 21 వ తేదీన ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు . పౌర సేవకులు దేశం యొక్క పరిపాలనా యంత్రాంగాన్ని సమిష్టిగా మరియు పౌరులకు సేవ చేయాలనే అంకితభావంతో నడపాలని కూడా ఈ రోజు ప్రధాన అంశమన్నారు. మనకు తెలిసినట్లుగా సివిల్ సర్వీస్ అనేది దేశ ప్రభుత్వం యొక్క ప్రజా పరిపాలనకు బాధ్యత వహించే సేవలు అన్నారు. పలు సంస్కృతి సాంప్రదాయలతో కలిసి ఉన్నది మన భారతదేశం అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసినప్పుడు, పెన్షన్ మంజూరు, రైతుకు పంట పరిహారం, ఇళ్ల మంజూరు వంటివి చేయడం ద్వారా సివిల్ సర్వీస్ కి సంతృప్తి కల్పిస్తుందన్నారు. మంచి నమ్మకంతో సివిల్ సర్వీస్ కి వెళితే విజయం సాధించగలమన్నారు. 16వ నేషనల్ సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా సభ్యులచే జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.

జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ మాట్లాడుతూ తొలిత అందరికీ జాతీయ పౌర సేవల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ సమగ్రతకి సివిల్ సర్వీస్ ఒక స్టీల్ ఫ్రేమ్ అని రవీంద్రనాథ్ ఠాగూర్ అభివర్ణించారన్నారు. స్వతంత్రం వచ్చిన తరువాత మనం ప్రజాస్వామ్యం తో ముందుకు పోవడం జరుగుతుందన్నారు.తద్వారా అన్ని రంగాలల్లో అభివృద్ధి సాధించవచ్చున్నారు . ప్రపంచంలో భరత్ అగ్రగామి దేశంగా నిలవటానికి కారణం సివిల్ సర్వీస్ అధికారులే కారణమన్నారు . సివిల్ సర్వీస్ అధికారులు అధికారులతో మమేకమై ముందుకు సాగడం ద్వారా దేశం అభివృద్ధి పదంలో ముందుకు సాగుతుందన్నారు. కోవిడ్ మొదటి దశలో తను శ్రీకాకుళంలో ట్రైని జాయింట్ కలెక్టర్ గా చేరడం జరిగిందని జిల్లా కలెక్టర్ తనకి కోవిడ్ భాద్యతలు అప్పగించారని అప్పుడు నిర్వహించిన విధులు మంచి సంతృప్తి కల్పించిందన్నారు.

ఐ.ఎ.ఎస్ 1997 బ్యాచికి సంబంధించిన ఆర్. అప్పారావు మాట్లాడుతూ తన సర్వీస్ లో పలు భాద్యతలు నిర్వహించడం జరిగిందని. అందులో తిరుమల తిరుపతి దేవస్థానంలో నాలుగు సంవత్సరాలు విధులు నిర్వహించడం చాలా ఆనందాన్ని, సంతృప్తిని ఇచ్చిందన్నారు. నా ప్రతి విజయం వెనుక నా భార్యా ప్రోత్సాహం ఉందన్నారు.

జిల్లా ఇంచార్జి సూపరెంటెన్డెంట్ అఫ్ పోలీస్ మణికంఠ మాట్లాడుతూ సివిల్ సర్వీస్ సాధించడానికి చేసిన ప్రయత్నాలు వివరించారు. తన గోల్ కు ఇన్స్పిరేషన్ కల్పించిన పలు అంశాలు తెలిపారు. మనం చేసే పని ప్రతిఒక్కరికి మేలుకలిగేదిగా ఉండాలన్నారు.

టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తను కడప జిల్లా వాసినని తన ఆరవ ప్రయత్నంలో సివిల్ సాధించడం జరిగిందన్నారు . జిల్లా అధికారులతో, ప్రజలతో మమేకమైన విధులు నిర్వహించినప్పుడు మంచి అధికారిగా గుర్తింపు లభిస్తుందన్నారు.

జిల్లా అటవీ శాఖాధికారి నిషాకుమారి మాట్లాడుతు ఇటువంటి సర్వీస్ దొరకడం చాలా సంతోషంగా ఉందని తెలుపుతూ తన అనుభవాలు తెలిపారు.

కార్యక్రమంలో పలుశాఖ అధికారులు సివిల్ సర్వీస్ సాధించడానికి వారు చేసిన కృషి, అలాగే పలువురు ఐ.ఎ.ఎస్ ల వద్ద పనిచేసిన అనుభవాలు తెలిపారు. నిరంతరం ప్రజలకు సేవాలాందించాలనే లక్ష్యంతో పనిచేసేది ఒక్క జిల్లా కలెక్టర్లే అన్నారు. ఐ.ఎ.ఎస్ లతో కలసి పనిచేయడం మనకు ఒక స్ఫూర్తి కల్పిస్తుందని అది మనందరి అదృష్టం అన్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీ కేష్ లాఠకర్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, ఇంచార్జి సూపరెంటెన్డెంట్ అఫ్ పోలీస్ మణిఖంట, జిల్లా అటవీ శాఖాధికారి నిషాకుమారి, టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, పదవీ విరమణ పొందిన ఐ.ఎ.ఎస్ అధికారి రుంకు అప్పారావులకు పుష్ప గుచ్చాలు అందించి దుషాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం అందరు రెవెన్యూ, జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ శ్రీ కేష్ లాఠకర్ గారికి పుష్పగుచ్చాలు అందించి దుషాలువాతో ఘనంగా సత్కరించారు

ఈ కార్యక్రమానికి జిల్లా రెవిన్యూ అధికారి రాజేశ్వరీ, రెవిన్యూ డివిజనల్ అధికారి బోడేపల్లి శాంతి వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతుల్లో భరోసా నింపేందుకే గుర్తింపు శిబిరాలు



విజయనగరం: సమాజంలో ఇతరులతో సమానంగా తాము లేమని అధైర్యపడకుండా, విభిన్న ప్రతిభావంతులకు అండగా ప్రభుత్వాలు వున్నాయని భరోసా ఇచ్చేందుకు నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న ఉపకరణాల పంపిణీ గుర్తింపు శిబిరాలు దోహదం చేస్తాయని రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ, అలిమ్ కో, హైదరాబాద్‌ల ఆధ్వర్యంలో విజయనగరం నియోజకవర్గ స్థాయి ఉచిత ఉపకరణాల పంపిణీ గుర్తింపు శిబిరం శుక్రవారం నగరంలోని కంటోన్మెంట్‌లోని నగరపాలక సంస్థ మునిసిపల్ హైస్కూల్‌లో జరిగింది. శిబిరాన్ని ప్రారంభించి అక్కడికి వచ్చిన దివ్యాంగులతో డిప్యూటీ స్పీకర్ మాట్లాడారు. అధికారులతో మాట్లాడి శిబిరంలో చేసిన ఏర్పాట్లను తెలుసుకున్నారు. రాష్ట్ర విభిన్నప్రతిభావంతుల శాఖ ద్వారా పది మంది దివ్యాంగులకు బ్యాటరీతో కూడిన మూడు చక్రాల స్కూటర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ చిత్రపటానికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల పాలతో అభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో వుండాలని ముఖ్యమంత్రి చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ శిబిరం ఏర్పాటయ్యిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ గుర్తింపు శిబిరాలు నిర్వహించి అర్హులైన విభిన్నప్రతిభావంతులకు ఉచితంగా ఉపకరణాలు అందించనున్నాయని చెప్పారు. జిల్లాలో ఇప్పటికే ఆరు నియోజకవర్గాల్లో ఈ శిబిరాలు పూర్తయ్యాయని వీటి ద్వారా 2027 మంది విభిన్న ప్రతిభావంతులకు రూ.2.70 కోట్ల విలువైన 3178 పరికరాలు, ఉపకరణాలు అందించేందుకు గుర్తించడం జరిగిందన్నారు. ఈ శిబిరాల ద్వారా అధికారులు, ప్రజాప్రతినిధులు విభిన్నప్రతిభావంతులకు అండగా వున్నామనే ధైర్యాన్ని కల్పించారని పేర్కొన్నారు. శిబిరానికి హాజరైన వారికి ఉచితంగా భోజనం అందించే ఏర్పాట్లు కూడా పంచముఖ ఆంజనేయ అన్నదాన ట్రస్టు ద్వారా చేశామన్నారు.

నగర మేయర్ వి.విజయలక్ష్మి మాట్లాడుతూ తమ దైనందిన పనులను ఇతరులపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా పూర్తి చేసుకోవడానికి విభిన్నప్రతిభావంతులకు ఉపకరణాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ శిబిరంలో అందజేస్తున్న ఉపకరణాలు జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు.

నగర డిప్యూటీ మేయర్ రేవతి, విభిన్నప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు జగదీష్, జిల్లా పరిషత్ డిప్యూటీ సి.ఇ.ఓ. రాజ్‌కుమార్, తహశీల్దార్ బంగార్రాజు, మునిసిపల్ కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం జిల్లాకు జగనన్న మరో అద్భుత కానుక



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల శ్రీకాకుళం జిల్లాలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా భావనపాడు పోర్ట్ పనులును ప్రారంభోత్సవము చేసిన అతి కొద్ది రోజులలోనే ఈ ఏప్రియల్ 29న సుమారుగా 150కోట్ల విలువతో శ్రీకాకుళం పాత్రునివలసలో టిడ్కో హౌసింగ్ ప్రాజెక్ట్ ను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్ళు అందజేయడం అనేది శ్రీకాకుళం జిల్లా పట్ల ముఖ్యమంత్రి కి ఉన్న అభిమానంగా భావించవచ్చు ఇందులో భాగముగా టిడ్కో ఛైర్మన్ గా గృహ ప్రవేశాలు ప్రారంభోత్సవం పై ముందస్తు ఏర్పాట్లు పరిశీలన.రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ అధికారిక పర్యటనలో భాగముగా శ్రీకాకుళంలో పాత్రునివలస ఈ నెల 29వ తారీఖున టిడ్కో ఇళ్ళు ప్రారంభోత్సవం చేసే కార్యాచరణలో భాగంగా శ్రీకాకుళం జిల్లాలోని పాత్రునివలసలో టిడ్కో గృహసముదాయలను కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారితోను, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నాగావళి నదిలో నిర్మాణం జరిగిన 4యం ఎల్ డి సురక్షిత మంచి నీటి సరఫరా తుది దశ పనులు ఎస్.టి.పి ట్రయిల్ రన్ పనులను మరొకసారి పరిశీలించడం జరిగింది.అనంతరం పాత్రునివలసలో వద్ద నిర్మాణం జరుగుతున్నటువంటి 1280 టిడ్కో ఇళ్లకు సంబందించి (హౌసింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్) యొక్క పనుల పురోగతిని సంభందిత ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ (వి.ఎన్.సి అండ్ శింఘన్) సిబ్బందితో కలిసి పర్యటించి ఈ ఏప్రియల్ 29 నాటికి అన్ని సదుపాయాలతో పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసేందుకు సమిష్టిగా కృషి చేయాలని అధికారులకు ఏజేన్సీ సిబ్బందికి తెలియజేయటం జరిగింది.భారతదేశములో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధముగా లబ్ధిదారులకు ఒక్క రూపాయికే ఇళ్ళు ఇవ్వటమే కాకుండా వారి పేరిట ఉచిత రిజిస్ట్రేషన్ల చేయించి సమాజములో వారికంటు ఒక హోదాను మరియు గౌరవాన్ని కల్పించిన ఘనత మన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందని అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని తెలియడం జరిగింది.ఇప్పటికే రాష్టంలో గత మూడు నెలల్లో విజయనగరం ఉమ్మడి తూర్పు గోదావరి ఉమ్మడి వెస్ట్ గోదావరి ఉమ్మడి నెల్లూరు ఉమ్మడి కర్నూల్ జిల్లాలో ఇప్పటికే ఏభై వేలు గృహాలు అందించడం జరిగింది తదుపరి ఈ ఏప్రియల్ నుండి జూన్ 2023 వరకు ప్రభుత్వం నిర్దేశించిన విధముగా ఒక లక్షా యాభై వేల ఇళ్లను లబ్ధిదారులకు అందించే కార్యక్రమములో భాగముగా చేయవలసిన హౌసింగ్ మురుగు నీటి శుద్ధి (ఎస్ టి పి ) ఇన్ఫ్రాస్ట్రక్చర్ ( రోడ్లు మంచినీటి డ్రైనేజీ ఎలక్ట్రికల్ ) అన్ని పనులు పూర్తి చేసి అన్ని సదుపాయాలతో ఇళ్లను లబ్ధిదారులుకు అందించాలని అధికారులుకు ఆదేశించడమైనది.అనంతరం పాత్రునివలస లో నిర్మాణములో ఉన్నటువంటి 1280 గృహ సముదాయాలకు సంబందించి సివరెజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను పరిశీలించి ఈ గృహ సముదాయాలలో వెలువడే మురుగు నీరును శుద్ధి చేసి ఆ నీరును వ్యవసాయం చేసుందుకే అనుగుణముగా ఉపయోగపడేటట్లు తీసుకున్న అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది,ఇంకనూ చేయవలసి ఉన్నటువంటి పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ఈ ఏప్రియల్ 29 నాటికి లబ్ధిదారులకు అందించాలని కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారికి అధికారులకు ఆదేశించడం జరిగింది.విధముగా లబ్ధిదారులకు రుణాల మంజూరు కల్పించే విషయములో మెప్మా డిపార్ట్మెంట్ అధికారులు టిడ్కో అధికారులు కలిసి సమన్వయముతో పనిచేయాలని సూచించడం జరిగింది. తెలిపిన ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ సి.హెచ్.ఓబులేసు ,మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కిరణ్ కుమార్ ,టిడ్కో సూపరెంటెన్డింగ్ ఇంజనీర్ డి.నరసింహ మూర్తి , ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ వారి సహోద్యోగులు సి.ఎల్.టి.సి సభ్యులు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారి సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శ్రీ క్షేత్రం లో సంతానలక్ష్మీ దేవికి పంచామృత అభిషేకాలు




విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రం లో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సంతానలక్ష్మి దేవికి పంచామృత అభిషేకాలు,అర్చన, ప్రత్యేక పూజలు గమనించారు.వేదమంత్రాల నడుమ దేవాలయం అర్చకులు చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు ,చామర్తి రమేష్ ఆచార్యులు సంయుక్తంగా సంతాన లక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు .ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# చలివేంద్రం ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ ఇప్పలపోలమ్మ సమైక్య కమిటీ



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం పట్టణ గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ ఇప్పల పోలమ్మ సమైక్య కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ నాయుడు వీధిలో అమ్మవారి గుడివద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఇప్పలపోలమ్మ గుడి వద్ద ఏర్పాటుచేసిన ఈ చలివేంద్రంలో మంచి నీటితోపాటు మజ్జిగ కూడా పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లా డుతూ ఎండలు ఎక్కువగా ఉండడంతో ఇప్పలపోలమ్మ పండగ సందర్భంగా గుడికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేం దుకు ఈ చలివేంద్రం ప్రారంభించడం జరిగిందన్నారు. దీనిని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జివి రమణారావు, నెయ్యిగాపుల సురేష్, సిరిపురపు గౌరీశంకర్, మంత్రి రవి, బార్నాల సీతారాం, చందక రవి, వంగల దాలి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488